

నెల్లూరు : మూలాపేట వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం నృత్య ప్రదర్శన



ఇస్కాన్ ఆలయంలో ఊయల సేవలో బాలకృష్ణుడు

ముకుందా.. మురారీ.. ! 3

ఈనాడు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 15 ఆగస్టు 2017 పేజీలు 16

సిలికా నకిలీ బిల్లుల ముఠా అరెస్టు 2

ఆహ్లాదకరం.. వైకుంఠ మహా ప్రస్థానం 16



నెల్లూరు : పోలీసు కవాతు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన వేదిక

సర్వజనుల సౌభాగ్యం.. అసలైన స్వాతంత్ర్య ఫలం (మధ్యపేజీల్లో)

కిరోసిన్ ఆవిరవుతోంది!

పంపిణీ కాకుండా డీలర్ల వద్ద 2.73లక్షల లీటర్ల నిల్వ

జూన్ నుంచి ఇదే పరిస్థితి ● అధికారులకు అందని ప్రభుత్వ ఉత్తర్వులు

జూన్ నెలలో జిల్లా వ్యాప్తంగా కార్డుదారులకు కిరోసిన్ పంపిణీ చేశారు. అంతలోనే పంపిణీ చేయవద్దంటూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. డీలర్ల వద్ద కిరోసిన్ అలాగే నిల్వ ఉండి పోయింది. పొగ రహిత రాష్ట్రంగా జూన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో అప్పటి నుంచి కార్డుదారులకు కిరోసిన్ పంపిణీ జరగటం లేదు. అయితే ప్రభుత్వం పంపిణీ చేసిన కిరోసిన్ ఏమి చేయాలో అర్థంకాక డీలర్లు సతమతమవుతున్నారు. కిరోసిన్ ఆవిరైతే తమకే నష్టమంటూ డీలర్లు చెబుతున్నారు. డీలర్ల వద్ద నిల్వ ఉన్న కిరోసిన్ ఇటు లబ్ధిదారులకు అందక అటు ప్రభుత్వం వెనక్కు తీసుకోకపోవడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

దుత్తలూరు, ఉదయగిరి, న్యూస్‌టుడే




జిల్లాలో మొత్తం 1,889 చౌక దుకాణాలు, 8,28,292 కార్డులున్నాయి. వీటిల్లో తెలుపు రంగు కార్డులు 7,68,643 ఉన్నాయి. ప్రతి నెలా 7,16,752 మంది కార్డుదారులు సరకులు తీసుకుంటున్నట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. గతంలోనే కేంద్ర ప్రభుత్వం చక్కెరపై ఇస్తున్న రాయితీని ఎత్తివేసింది. రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా ఇస్తున్న చక్కర పంపిణీని నిలిపివేశారు. జూన్ నెల నుంచి పొగ రహిత రాష్ట్రంగా ప్రభుత్వం ప్రకటించింది. జూన్ నెల నుంచి కిరోసిన్ కూడా పంపిణీ జరగదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ నెలకు ...మిగతా 7లో

పారదర్శకంగా బెట్టింగ్ కేసు విచారణ:ఎస్పీ

ఎస్పీని కలిసిన వైకాపా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు,న్యూస్‌టుడే

క్రికెట్ బెట్టింగ్ కేసు విచారణను పారదర్శకంగా చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. ప్రధాన నిందితుడు కృష్ణసింగ్, ఇతర నిందితుల నుంచి కీలక సమాచారాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. మొత్తం వ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందన్న విషయమై విచారణలో తేలుతుందన్నారు. ఒక ఎమ్మెల్యేకు రూ. 40 లక్షలు బుకీల నుంచి మధ్యవర్తి ద్వారా అందిన విషయమై ...మిగతా 7లో



ఆస్తులపై గురి

జైలుకు చేరిన బుకీలు

వెలుగులోకి వస్తున్న కొత్త పేర్లు

ఆచితూచి పోలీసుల అడుగులు

ఈనాడు-నెల్లూరు

క్రికెట్ బుకీలు మళ్లీ జైలు బాట పట్టారు. కోర్టు ఇచ్చిన అనుమతి సోమవారం సాయంత్రం అయిదు గంటలకు ముగిసింది. పోలీసు కస్టడీకి తీసుకున్న అయిదుగురు ప్రధాన బుకీలను శనివారం సాయంత్రం తిరిగి జైలుకు పంపారు. బెట్టింగ్ కేసు విచారణలో భాగంగా కృష్ణసింగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, షంషీర్, రమేష్ కుమార్, వెంకటరమేష్‌లను కోర్టు అనుమతితో శనివారం ఉదయం పోలీసు కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. ముగ్గురు న్యాయవాదుల సమక్షంలో పోలీసులు పూర్తి స్థాయిలో విచారించారు. కస్టడీకి తీసుకోటానికి ముందే నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సామగ్రి ద్వారా కొన్ని ప్రశ్నలను పోలీసులు సిద్ధం చేసుకున్నారు. ఇందులో ప్రధానంగా కృష్ణసింగ్, షంషీర్‌ల పాత్ర ఎక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో వారినే ఎక్కువగా ప్రశ్నించినట్లు సమాచారం. వారి నుంచి లభించిన వివరాల ప్రకారం దర్యాప్తును మరింత ముందుకు తీసుకెళ్లనున్నారు. ఇదే సమయంలో మిగిలిన బుకీలకు ఇంకా ఎక్కడెక్కడ లింకులు ఉన్నాయనే కోణంలో పోలీసు దర్యాప్తు జరిగినట్లు తెలిసింది.

● పోలీసులు స్వాధీనం చేసుకున్న పరికరాల ద్వారా భారీ మొత్తంలో లావాదేవీలు జరిగిన ఖాతాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. ఇందులో కొన్ని కోడ్ నెంబర్లతో ఖాతాలు ఉన్నట్లు సమాచారం. అవి ఎవరికి సంబంధించిన లావాదేవీలు? బెట్టింగ్ వ్యవహారంలో ...మిగతా 7లో



జిల్లాలో పాఠశాలల అదనపు తరగతి గదుల పనులు ఎక్కడికక్కడ అసంపూర్తిగా నిలిచిపోయాయి. సర్వశిక్ష అభియాన్ కింద గదుల నిర్మాణానికి కేటాయించిన నిధుల్లో పలు చోట్ల స్థానికంగా ఉన్న నిర్వహణ కమిటీలు, ఇంజినీరింగ్ అధికారులు చేతివాటం చూపడంతో ఈ పరిస్థితి నెలకొంది. రెండేళ్లుగా విద్యార్థులు , ఉపాధ్యాయులు తరగతి గదుల కొరతను ఎదుర్కొంటున్నారు.

నిధుల కక్కుర్తి .. పనులు అసంపూర్తి

పురోగతి లేని పాఠశాలల అదనపు తరగతి గదులు, భవనాల నిర్మాణం

కమిటీలు, ఇంజినీరింగ్ అధికారుల చేతివాటం

నాయుడుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో రెండేళ్ల కిందట విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా అదనపు తరగతి గదులు, నూతన భవనాల నిర్మాణానికి సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)పథకం కింద విద్యాశాఖ రూ. 51.01 కోట్లు కేటాయించింది. నిధులను ఆయా పాఠశాలల నిర్వహణ కమిటీల ఖాతాల్లో జమ చేశారు. ఎస్ఎస్ఏ పరిధిలో ఉన్న ఇంజినీరింగ్ అధికారులు గదుల నిర్మాణానికి అవసరమైన అంచనాలు తయారు చేసి స్థానికంగా ఉన్న పాఠశాలల విద్యాకమిటీల ఆధ్వర్యంలో పనులు చేయించాల్సి ఉంటుంది. ఇలా గుత్తేదారుల జోక్యం లేకుండా కమిటీల ద్వారా పనులు చేపట్టడం వలన నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఈ విధంగా అదనపు తరగతి గదుల పనులన్నింటినీ కమిటీలకు అప్పగించారు. అయితే గ్రామ స్థాయిలో ఉన్న కొందరు చోటా నేతలు, గుత్తేదారులు ఇంజినీరింగ్ అధికారుల సహకారంతో కమిటీలను అడ్డం పెట్టుకొని నాయుడుపేట, గూడూరు ,నెల్లూరు డివిజన్లలో పనులు దక్కించుకొని నాణ్యత లేకుండా, అసంపూర్తిగా పనులు చేశారు. ఇంజినీరింగ్ , ఎస్ఎస్ఏ అధికారులు పనుల పురోగతిపై ఇచ్చే ధ్రువీకరణ పత్రాల ఆధారంగా ప్రాధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ అధ్యక్షులు బ్యాంకు నుంచి నిధులు డ్రా చేసి ఇవ్వాల్సి ఉంటుంది. ఇంజినీరింగ్ అధికారులు ఒక పని చేస్తే రెండు చేసినట్లుగా నివేదిక ఇ చ్చారు. కమిటీ ఛైర్మన్లు ఎక్కువగా రాజకీయ నేతల కనుసన్నల్లో నియమించిన వారు కావడంతో పలు చోట్ల తక్కువ పని చేసి అధిక మొత్తంలో ...మిగతా 7లో



పండ్లూరులో పునాదుల వరకు నిర్మించి వదిలేసిన పాఠశాల భవనం



నాణ్యత లేకుండా బిగించిన తలుపులు

ఎర్రచెరువు.. అక్రమార్కులపరం

గ్రావెల్ తవ్వకాలతో గోతులమయం

ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం

జనావాసాలకు ప్రాణాంతకం



ఎర్రచెరువు ఎత్తుపల్లాలుగా ఉన్న దృశ్యం

న్యూస్‌టుడే, సంగం

సంగంలోని ఎర్రచెరువులో యథేచ్ఛగా జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలు ఇప్పుడు ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టాన్ని తెస్తోంది. సమీపంలో తనిఖీకేంద్రం దళితవాడ ప్రజానీకానికి ప్రాణాంతకంగా మారాయి. ఈదుస్థితిని మార్చేందుకు జలవనరుల శాఖ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికయినా వెంటనే చర్యలు తీసుకోకపోతే వర్షాలు వచ్చిన తరువాత ఎటువంటి చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉండదని రైతులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

100 ఎకరాల ఆయకట్టు

ఎర్రచెరువు వంద ఎకరాల ఆయకట్టు కలిగి ఉంది. ఆయకట్టుకు సరిపడా ఈచెరువు విస్తీర్ణం కూడా వంద ఎకరాలు గతంలో ఉండేది. ఆక్రమణల కారణంగా ఇప్పుడు ఇది 50 ఎకరాల లోపునకు పరిమితమయింది. ఫలితంగా ఈచెరువులో నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఈ చెరువు కొండ దిగువనే ఉన్నందున వర్షాకాలంలో కొండ మీద నుంచి వచ్చే నీటితో పాటు పూడిక గణనీయంగా చేరుతుంది. దీంతో చెరువులో సుమారు అయిదు అడుగుల మేర పూడిక ఉన్నందున ఇందులో నీటి నిల్వ చాలా కష్టంగా మారింది.

పూడిక తొలగింపు శూన్యం

ఒకవైపు ఎర్రచెరువు పరిస్థితి అక్రమార్కుల చర్యల వల్ల దుస్థితిలో ఉంటే మరోవైపు పూడిక తొలగించేందుకు, ఆక్రమణలు తొలగించేందుకు జలవనరుల శాఖ నుంచి చర్యలు లేవు. ఫలితంగా చెరువు పరిస్థితి అంతంత మాత్రంగా తయారైంది. అయితే జాతీయ రహదారి అభివృద్ధి పనులు, సంగం బ్యారేజి పొర్లుకట్టల నిర్మాణాలకు ఇక్కడ నుంచి గ్రావెల్ తవ్వకునేందుకు అనుమతులు లభించాయి. ఇందుకు ఈచెరువును నమ్ముకున్న రైతులు సంతోషించారు. ఈవిధంగానైనా పూడిక తొలగిపోతోందనుకున్నారు. ఫలితంగా చెరువు బాగు పడుతుందనుకున్నారు.

అన్నదాతల ఆశలకు విరుద్ధం

రైతుల ఆశలకు విరుద్ధంగా ఇక్కడ పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ గ్రావెల్ తవ్వకాలను ఇష్టానుసారంగా చేశారు. చెరువులో సాగునీటిని తరలించే రెగ్యులేటరు మట్టానికి అనుగుణంగా గ్రావెల్‌ను తవ్వలేదు. చెరువులో ఎక్కడ బడితే అక్కడ తమకు ఇష్టం వచ్చిన చోట పద్ధతి లేకుండా తవ్వకాలు చేశారు. దీంతో ఇప్పుడు చెరువులో ఎక్కడ చూసినా గ్రావెల్ గోతులు కనిపిస్తున్నాయి. వర్షం వస్తే ఈగోతుల్లో నీరు అక్కడే నిల్వ ఉంటుంది. తూము వద్దకు చేరుకునే పరిస్థితి లేదు. చెరువులో ఎక్కడికక్కడ అడ్డుగోడలు కట్టినట్లుగా ఉంది. చెరువు నుంచి ఆయకట్టుకు నీరందించే రెగ్యులేటరు వద్ద పూడిక చాలా ఎక్కువగా ఉంది. దీన్ని తొలగించలేదు.

జలకళ ఏర్పడినా ఫలితం లేదు

వర్షాలు వచ్చి ఎర్రచెరువు నిండినా చెరువు జలకళతో కళకళ లాడాల్సిందే కాని, ఇందువలన ఉపయోగం ఉండదు. ఈ నీరు చెరువు రెగ్యులేటరు వద్దకు చేరదు. ఈ చెరువుకి దక్షిణంగా ఆయకట్టు ఉంది. చెరువులో ఉత్తరం, తూర్పు, పడమర దిక్కుల నుంచి నీరు వచ్చి చెరువులో దక్షిణంగా ఉన్న రెగ్యులేటరు వద్దకు చేరే పరిస్థితి లేదు. ఇప్పుడు చెరువులో ఉత్తర భాగం అంతా పల్లంగా మారింది. దక్షిణ భాగం మెరకగా మారింది. ఇందువలన చెరువులో నీరు ఎక్కడికక్కడ నిలుస్తుంది. వృథా నిల్వగా మారుతుంది.



ముందుకు కదలని నీటి నిల్వ

ప్రజలకు ప్రాణాంతకం

ఈచెరువుకి అత్యంత సమీపంగా తనిఖీ కేంద్రం వద్ద దళితవాడ, తిరమన తిప్ప బీసీకాలనీలున్నాయి. చెరువులో విచ్చలవిడిగా ఉన్న గ్రావెల్ గోతుల్లో నీటి నిల్వ చేరితే ఇక్కడ ప్రజలకు ఇవి ప్రాణాంతకంగా తయారవుతాయి. దీంతో వీరు ఆందోళనకు గురవుతున్నారు.

జలవనరుల శాఖ స్పందన అవసరం



తూము వద్ద నీటి సరఫరాకు ఆటంకంగా గ్రావెల్

పరిస్థితులను అధిగమించేందుకు జలవనరుల శాఖ ఇప్పటికైనా స్పందించాలి. ఎర్రచెరువులో గ్రావెల్ గోతులు లేకుండా చర్యలు చేపట్టాలి. అప్పుడు చెరువు పూర్తిగా ఒకేవిధంగా ఉంటుంది. నీటి నిల్వ పెరుగుతుంది. చెరువు రెగ్యులేటరు వద్ద పూడిక తొలగిస్తే ఈచెరువులో నీరు ఆయకట్టుకు నేరుగా చేరుతుంది. రైతులకు మేలు జరుగుతుంది. జలవనరుల శాఖ సెక్షన్ అధికారి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

మాజీ ఎమ్మెల్యేకి త్రుటిలో తప్పిన ప్రమాదం

ఉలవపాళ్ల(దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని ఉలవపాళ్ల సమీపంలో సోమవారం జరిగిన ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆయన అల్లూరు నుంచి కావలి వెళుతుండగా ఉలవపాళ్ల వద్ద కారుకు అడ్డంగా టిప్పర్ వచ్చింది. దీంతో ఆయన కారు టిప్పర్ వెనుక భాగాన్ని ఢీకొనా ఆగిపోయింది. డ్రైవరు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. అనంతరం ఆయన కారులో కావలి వెళ్లారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మెట్టు(చిట్టమూరు), న్యూస్‌టుడే : చిట్టమూరు మండలంలోని మెట్టు గ్రామానికి చెందిన డి.వీరాస్వామి ఆనే వ్యక్తి సోమవారం పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు, బాధితుల కథనం మేరకు అనారోగ్యంతో బాధ పడుతున్న వీరాస్వామి పురుగుల మందు తాగి మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పురుగుల మందుతాగిన విషయాన్ని గుర్తించిన స్థానికులు '108'కు సమాచారం ఇచ్చి కోట వైద్యశాలకు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరస్వామికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు లేదు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ముసునూరు(కావలి పట్టణం), న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ముసునూరు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి రైలుకింద పడి మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడి వయసు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. చొక్కాపై రేంజర్స్ టైలర్స్ ముసునూరు అనే లేబుల్ ఉంది. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై భాస్కర్ తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని..

వేంపాడు (వరికుంటపాడు), న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న మోటారు సైకిళ్లు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన వరికుంటపాడు మండల పరిధిలోని వేంపాడు వద్ద 565వ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. వింజమూరు మండలం భట్టువారిపాలెం గ్రామానికి చెందిన యాకసిరి ప్రసాదు రామాపురం గ్రామానికి చెందిన యాకసరి మాల్యాద్రి రామాపురం నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరి పామూరుకు వెళ్తుండగా పామూరు నుంచి వేంపాడు గ్రామంలోకి వెళ్లేందుకు ఎదురుగా వస్తోన్న మరొక మోటారు సైకిల్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో యాకసిరి ప్రసాదు (26) తలకు బలమైన రక్తపు గాయమవడంతో చికిత్స నిమిత్తం పామూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. యాకసిరి మాల్యాద్రితోపాటు వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం పామూరుకు తరలించారు. సంఘటన స్థలానికి దుత్తలూరు ఎస్సై ఎ.వెంకటరాజేష్ వెళ్లి పరిశీలించారు.

అధిక బరువు వాహనాలు అదుపులోకి

తడ, న్యూస్‌టుడే: చింతవరం నుంచి చెన్నైకు అధిక బరువుతో వెళుతున్న మూడు సిలికా లారీలను తడ ఎస్సై డి.వెంకటేశ్వరరావు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. అధిక బరువును పరిశీలించాల్సిందిగా భీములవారిపాళెం రవాణాశాఖ తనిఖీ కేంద్రం అధికారులకు అప్పగించారు. వాటి బిల్లులను కూడా పరిశీలించాల్సిందిగా తనిఖీ కేంద్రంలోని గనులు, భూగర్భశాఖ అధికారులకు సూచించారు.

రైలు నుంచి జారిపడి యువకుడి దుర్మరణం

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి దేవకుమార్ (30)అనే యువకుడు మృతి చెందిన సంఘటన గూడూరు రైల్వే జంక్షన్ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈఘటన ఉదయం 6.45 గంటల సమయంలో గూడూరు-తిరుపతి రైల్వే మార్గంలో రెండో పట్టణం నుంచి నెల్‌క్యాస్ట్‌కు వెళ్లే రైల్వేగేటు సమీపంలో సోమవారం జరిగింది. కదులుతున్న రైల్లో నుంచి ప్రమాదవశాత్తు జారీ పడిన సంఘటన ప్రత్యక్షంగా రైల్వే గేటు వద్ద చూసిన వాహనదారులు, చోదకులు తీవ్ర భయాందోళన చెందారు. అందరూ కదులుతున్న రైలును చూస్తున్న క్రమంలోనే యువకుడు మృతి చెందడంతో ఏమీ చేయలేని నిస్సహాయస్థితి నెలకొంది. క్షణాల వ్యవధిలో శరీరం తునాతునకలైంది. గూడూరు రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఒడిశా ప్రాంతంలోని జర్సీగూడ నుంచి ఈరోడ్డుకు వరకు జనరల్ టికెట్ తీసుకొన్న



మృతి చెందిన దేవకుమార్

యువకుడు ఈనెల 12వ తేదీన అక్కడ నుంచి రైల్లో ప్రయాణిస్తున్నాడు. ఈక్రమంలో బోగీలో నుంచి ప్రమాదవశాత్తు జారీ పడి మృత్యువాతకు గురయ్యాడు. మృతుడి శరీరంపై చొక్కాతో పాటు బనీయన్, న్యావీ బ్లూకలర్ జీన్స్, సెల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. ఫోన్ ఆధారంగా అందులోని సమాచారాన్ని అందించారు. ఒడిశా

రాష్ట్రం జస్‌పూర్, సర్దాబాద్ జర్సీగూడ పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మరణానంతరం పరీక్ష నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. రైల్వే ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. రైలు కింద పడి మృతి చెందిన యువకుడిని చూసేందుకు పరిసర ప్రాంతంలో పని చేస్తున్న ఒడిశాకు చెందిన కార్మికులు, స్థానికులు వచ్చారు.

సిలికా నకిలీ బిల్లుల ముఠా అరెస్టు

చింతవరం(చిల్లకూరు), న్యూస్‌టుడే : సిలికా ఖనిజాన్ని తరలించేందుకు నకిలీ వే- బిల్లులు సృష్టించిన ముఠాను పోలీసులు అదుపులోని తీసుకొన్నారు. ఈ మేరకు నిందితులను సోమవారం అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచారు. స్థానిక రక్షక నిలయాధికారి అంకమ్మ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని చింతవరం సమీపానున్న సిలికా గనుల్లోంచి ఖనిజాన్ని రవాణా చేసేందుకు కొందరు ముఠాగా ఏర్పడ్డారు. అనుకొన్నదే తడవుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వం మంజూరుచేసే వేబిల్లుల మాదిరిగానే ఏమాత్రం అనుమానం రాకుండా ముద్రించి ఖనిజాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటించేవారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు సిలికా లారీలను తనిఖీ చేయడంతో నకిలీ వే-బిల్లుల వ్యవహారం బయటపడింది. అక్కడి పోలీసులు సంబంధిత గనుల యజమానులపై కేసులు నమోదు చేశారు. అప్రమత్తమైన యజమానులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై అంకమ్మ రంగంలోకి దిగి విచారణ చేపట్టడంతో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అవేమిటంటే.. తిరుపతి ప్రాంతానికి చెందిన తులసీరెడ్డి చిల్లకూరు మండలంలోని చింతవరంలో లారీల సరఫరా కార్యాలయాన్ని (బ్రోకర్ ఆఫీసు) నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు లారీల సరఫరా, గనుల్లో పనిచేసే గుమస్తాలతో పరిచయం పెంచుకొన్నారు. ఈ నేపథ్యంలోనే నకిలీ వే-బిల్లుల తయారీకి పథకం రచించారు. రెండున్నర నెలల కాల వ్యవధిలో దాదాపు 1,040 నకిలీ వే-బిల్లును తయారు చేసి విక్రయించారు. ఈ కేసులో నిందితులైన నెల్లూరు నగరానికి చెందిన కర్నాటి మోహనమురళి, మండలంలోని చింతవరం, కాకువారిపాళెం, ఉడతావారిపాళెం, వరగలి అడ్డరోడ్డు ప్రాంతాలకు చెందిన మీరామొహిద్దీన్ అలియాస్ మున్నా, కోట సోమశేఖర్, కురుగొండ వెంకటేశ్వర్లు, శేఖర్ అనే ఐదుగురిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి ల్యాప్‌టాప్, రెండు కంప్యూటర్లు, ప్రింటర్లు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన తులసీరెడ్డి, నెల్లూరు ప్రాంతానికి చెందిన మహేష్ అనే వారిని అరెస్టు చేయాల్సి ఉందని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. నిందితులకు కోర్టు రిమాండ్ విధించిందని తెలిపారు.

బంగారం అపహరణపై పోలీసులకు ఫిర్యాదు

మనుబోలు, న్యూస్‌టుడే: బంగారు నగలు అపహరణకు గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుబ్బారావు సోమవారం రాత్రి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడ్లపూడి గ్రామానికి చెందిన చెరుకూరు రత్నయ్య ఈనెల 7న రాత్రి గొర్రెలకు కాపలాగా వెళ్లాడు. భార్య లక్ష్మమ్మ ఒంటరిగా ఉండటంతో ఇంటికి తాళాలు వేసి సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఉదయం ఇంటికి వచ్చేసరికి తాళం తీసి ఉంది. బీరువా తాళం, ఇంట్లోని వస్తువులు యథాతథంగా ఉండటంతో రాత్రి ఇంటికి తాళం వేయడం మర్చిపోయినట్లు భావించింది. ఈ నెల 12న బీరువా తీసి చూడగా ఓ అరలో 11 సవర్ల బంగారం అపహరణకు గురైనట్లు గుర్తించి సోమవారం ఠాణాలో ఫిర్యాదు చేశారు. బీరువాలోని మరో అరలో ఉంచిన రూ.50వేల నగదు, ఆరు సవర్ల బంగారం అలానే ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ. 2778
సవర ధర	రూ. 22,224
వెండి కిలో	రూ. 42,000
వెండి గ్రాము	రూ. 42.00

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 1,500
పెద్దవి	రూ॥ 3,000
పొదలకూరు	
సన్నవి	రూ॥ 1,000
పెద్దవి	రూ॥ 2,200

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	82
రిటైల్	97
లేయర్	82
బ్రాయిలర్స్	136
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	160
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	90
లేయర్	82
బ్రాయిలర్స్	148
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	174
లేయర్ మాంసం	140



గూడూరు : గోపికలతో గోపాలకృష్ణుడి ఆటాపాట





గోపికల మధ్య గోపాలకృష్ణుడు.. నాయుడుపేట నవోదయ పాఠశాలలో చిన్న కృష్ణులు, గోపికల వేషధారణలో బాలలు

ముకుందా.. మురారీ



ఉదయగిరిలోని పురాతన కృష్ణమందిరంలో ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడి విగ్రహం







చిన్ని కృష్ణుడు పుట్టిన రోజు వేడుకలు జిల్లాలో సోమవారం ఘనంగా జరిగాయి. చిన్నారులకు కృష్ణుడి వేషధారణలు వేశారు. గోపికల మధ్యలో చేరి అల్లరి చేసే దృశ్యరూపకాలను పలు చోట్ల ప్రదర్శించారు. జిల్లా కేంద్రమైన నెల్లూరుతో పాటు కావలి, ఆత్మకూరు, కోవూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, ఉదయగిరి ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులకు అలంకరణలు చేసి ఉత్సవాలు చేశారు. గ్రామాలు, పట్టణాల్లోని దేవాలయాల్లో ఉదయాన్నే వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ముకుందా మురారీ అంటూ వేడుకున్నారు.

– న్యూస్‌టుడే బృందం







కావలి: రాధ, గోపిక, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు.. రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల వేణుగానం.. నెల్లూరు: ఇస్కాన్ ఆలయంలో చిన్నికృష్ణుడికి ఊయల సేవ

జేబీ యాజమాన్యంతో సిబ్బంది చర్చలు సఫలం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్ భారతి కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది 12 మంది, వీరికి మద్దతుగా నిలిచిన న్యాయపోరాట కమిటీతో కళాశాల యాజమాన్యం సోమవారం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది, న్యాయపోరాట కమిటీలోని కొందరిని తన కార్యాలయానికి పిలిచి మాట్లాడారు. తొలగించిన సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వారికి కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్ చేశారు. దీంతో రెక్టార్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో పనిచేశారని, వారిని విధుల్లో నుంచి తొలగించాలని తమకు లేదన్నారు. జేబీ జూనియర్ కళాశాల సంవత్సరానికి రూ. 4.50 లక్షల నష్టాల్లో నడుస్తుందన్నారు. విద్యార్థులు చాలినంతమంది చేరకపోవడంతోనే ఈ పరిస్థితి ఎదురయిందన్నారు. ప్రస్తుతం ఇక్కడ తొలగించిన సిబ్బందిని విశ్వోదయ సంస్థల్లో ఎక్కడ అవసరమైతే అక్కడ ఉపయోగించుకుంటామని తెలిపారు. కనీస వేతనం అమలుచేయాలన్న డిమాండ్ పట్ల రెక్టార్ స్పందిస్తూ నష్టాల్లో విద్యా సంస్థలు పనిచేస్తున్నాయని, ఇప్పటికిప్పుడు వేతనాలు పెంచుతామని చెప్పలేమని విద్యార్థులు పెరిగితే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం న్యాయపోరాట కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ 12 మంది 36 రోజులు నిరసన వ్యక్తం చేశాక స్పందించారన్నారు. వీరిపై కక్ష సాధింపు చర్యలకు దిగితే మళ్లీ ఆందోళనలు చేస్తామన్నారు. చర్చలు సఫలం కావడంతో బయటకు వచ్చి నిరసనను విరమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం న్యాయపోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం పాక్షిక విజయమేనని, కానీ జవహర్‌భారతి కళాశాల భూముల అక్రమాలు, యూజీసీ నిధుల దుర్వినియోగంపై పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో న్యాయ పోరాట కమిటీ నాయకులు, సభ్యులు పి. పెంచలయ్య, టి. మాల్యాద్రి, బాల కోటయ్య, సి. శారద, కోటిరెడ్డి, ఎస్. బ్రహ్మయ్య, ఎన్.జె. వర్మ, ప్రసన్నకుమార్, గగనకుమారి, జనసేన నాయకులు సిద్ధు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



చర్చలకు రావాలని న్యాయ పోరాట కమిటీ వారిని ఒప్పిస్తున్న ప్రిన్సిపల్ పాల్‌మనోహర్

చర్చలకు ముందు వాగ్వాదం

జేబీ సిబ్బందితో చర్చలు జరిపేందుకు ముందు నిరసన శిబిరం వద్ద వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యాలయానికి వచ్చిన రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి సిబ్బందికి మద్దతుగా నిలిచిన వారిని మీరెవరు అంటూ ప్రశ్నించారు. అనంతరం సిబ్బందిని రెక్టార్ తన కార్యాలయంలోకి పిలవగా వారితో న్యాయపోరాట కమిటీ సభ్యులు వెళ్లగా సిబ్బందితోనే మాట్లాడతానని, మిగిలిన వారంతా బయటకు వెళ్లాలనడంతో సిబ్బందితోపాటు, న్యాయపోరాట కమిటీ వారు బయటకు వచ్చేశారు. సిబ్బంది యథావిధిగా నిరసనకు కూర్చోవడంతో జేబీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పాల్‌మనోహర్ కమిటీ నాయకులతో మాట్లాడారు. రెక్టార్ తమపట్ల అనుచితంగా మాట్లాడారని ఆరోపించారు. సిబ్బందితోపాటు, కమిటీ తరఫున నలుగురు మాత్రమే లోపలకు రావలడంతో అందుకు సమ్మతించిన కమిటీ వారు చర్చలకు వెళ్లడంతో సమస్య సర్దుమణిగింది.

జిల్లాస్థాయి యోగా పోటీలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: యోగా అసోసియషన్ ఆఫ్ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో యోగా జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. వీరిలో గెలుపొందిన అభ్యర్థులు సెప్టెంబరు 9వతేదీ నుంచి 11వతేదీ వరకు తిరుపతిలో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పీవీ రమణయ్య, ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి పసుపులేటి రామ్మూర్తి, ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి లక్ష్మన్, అసోసియేషన్ కార్యదర్శి షణ్ముగ సెల్వం, కోశాధికారి ఖయూం, సుధాకర్‌శెట్టి, ఎన్. నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అండర్ - 11, 14, 17, 21, 25, 35 విభాగాల్లో బాల బాలికలను ఎంపిక చేశారు.



ఆసనాలు వేస్తున్న బాలికలు

విద్యుత్తు మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నూతన కమిటీ ఎన్నిక

ఫత్తేఖాన్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్లకు పీస్‌రేటు రద్దు చేసి సమానపనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని మీటర్ రీడర్ల ఎస్‌పీడీసీఎల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్కే హజరత్‌వలి పేర్కొన్నారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో విద్యుత్తు మీటర్ రీడర్ల జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీటర్ రీడర్లకు అర్హులైన వారిని సబ్ స్టేషన్‌లలో షిఫ్టు ఆపరేటర్లుగా నియమించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈనెల 16న ఛలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీటర్ రీడర్లు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. రామయ్య, పి. కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి జీఎస్ బాబు, నాయకులు వి. సుధాకర్‌రావు, ఎస్కే జాకీర్‌హుస్సేన్, పి. పెంచలప్రసాద్, సీహెచ్ మునికృష్ణయ్య పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంవీ వెంకటకృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పి. కిరణ్, ఉప కార్యదర్శిగా ఎస్కే సుబాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వై. అంకయ్య, కోశాధికారిగా ఆర్. బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా బి. రవిచంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కావలి

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని నార్తుఆమూలూరు దళితవాడ సమీపంలో సోమవారం అంబేడ్కర్ విగ్రహాన్ని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పట్టపు రవి చేతుల మీద ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కన్వీనర్ జి.ఆర్.అంబేడ్కర్, బౌద్ధ ప్రచారకులు షేక్ లియాఖత్ ఆలీ, దళిత మహాసభ రాష్ట్ర నాయకులు డక్కా రమణయ్య, అంబేడ్కర్ మిషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటరావు, జి.జనార్దన్, స్థానికులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

కావలి గ్రామీణం : పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం యాదవ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుర అధ్యక్షురాలు అలేఖ్య మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా యాదవ ఉద్యోగుల సంఘం వారు రోగులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో పుర ఉపాధ్యక్షుడు భరత్‌కుమార్, వైద్యశాల కమిటీ ఛైర్మన్ గుత్తికొండ కిషోర్, మాజీ పుర అధ్యక్షుడు శ్రీనివాసకిరణ్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు, వైద్యశాల పాలకమండలి కమిటీ డైరెక్టర్లు పాదర్తి నాగరాజు, వెంకట్రావు, మహేంద్ర పాల్గొన్నారు.

యువతకు ప్రోత్సాహం.. స్వాతంత్ర్య ఫలాలకు సార్థకం

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: బానిస సంకెళ్లు తెంచుకుని స్వాతంత్ర్యం తెచ్చుకుని ఏడు పదులైంది. అయినా నాటి స్వాతంత్ర్య వీరుల కలలు సాకారం కావడం లేదు. వారి ఆశయాలు సాధించాలంటే యువతకు ప్రోత్సాహం అవసరం. ఆ దిశగా పాలకులు తీసుకుంటున్న చర్యలు ఫలితమివ్వడం లేదు. స్వాతంత్ర్యం వచ్చాక . దేశం ఎంత అభివృద్ధి చెందింది... ఇంకెంత అభివృద్ధి చెందాలి.. . ఇందుకు పాలించే నాయకులు ఏం చేస్తున్నారు.. దేశానికి వెన్నెముక అయిన యువత ఇందుకు ఏం చేయాలన్న దానిపై యువతను 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా వారి అభిప్రాయాలను తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారి అభిప్రాయాలు.

యువత ముందుకు రావాలి

– బి..రవీంద్రబాబు, అంబేడ్కర్‌నగర్



దేశం అభివృద్ధి చెందాలంటే యువతే ముందుకు రావాలి. నేటి యువత వ్యక్తిగత సామర్థ్యాలు పెంపొందించుకోలేకపోవడం వంటి సమస్యలతో ఉన్నారు. దీంతో పాలకులు వీరిని ఓటుబ్యాంకుగానే చూస్తున్నారు. దీంతో దేశాభివృద్ధిలో యువత బాధ్యత తక్కువగా ఉంది. ఇందుకు యువత ముందుకు రావాలి.

కుల రాజకీయాలు వద్దు

– పి. మణికంఠ



కుల రాజకీయాలు అధికంగా ఉన్నాయి. ఇటీవల ఓటు బ్యాంకు కోసం కులానికి ఒక కార్పొరేషన్ కావాలని కోరడం చాలా బాధకరం. రాజకీయ పార్టీలు అధికారం కోసం వీటిని ప్రోత్సహిస్తున్నారు. దీని ప్రభావం దేశాభివృద్ధిపై పడుతోంది. పేదరికానికి తలెత్తే కారణాలు గమనించి ఆ దిశగా ప్రోత్సాహం అందిస్తే సరిపోతుంది.

అధికారం మోజులోనే నాయకత్వం

– జి.బెన్‌హర్



ఎందరో ప్రాణాలు త్యాగం చేసి, పోరాడి తీసుకొచ్చి స్వాతంత్ర్య ఫలాలు అందించారు. నేడు పాలించే నాయకులు అధికారం మోజుతో రాజకీయాల్లోకి వస్తున్నారు. ప్రజలకు అదిచేస్తాం ఇదిచేస్తామంటూ మభ్యపెట్టి దేశాన్ని కుంభకోణాల మయంగా మారుస్తున్నారు. ఇలా చేసే నాయకులను అధికారానికి అనర్హులుగా చేయాలి.

పేదరికాన్ని నిర్మూలించాలి

–ఎస్.టింకుబాబు



దేశాభివృద్ధిలో పేదరికం ప్రధాన సమస్యగా మారింది. చాలా ప్రాంతాలు ఇప్పటికీ అభివృద్ధికి ఆమడదూరం ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనా ప్రాంతీయ, కుల, మత బేధాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ఇవన్నీ దేశాభివృద్ధి నిరోధకాలుగా మారాయి. యువతను అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తే రానున్న తరంలోనైనా మార్పు వస్తోంది. ఈ దిశగా పాలకుల మాటలు కోటలు దాటుతున్నా ఆచరణలో కానరావడంలేదు.

నిరుద్యోగ సమస్య రూపుమాపితే

– ఎన్.మహేష్



దేశంలో ప్రధాన సమస్య నిరుద్యోగం. చదువుకున్న ప్రతిఒక్కరికీ ఉద్యోగాలు ఇవ్వలేమని పాలించే నాయకులు చెబుతున్నా కనీసం ఉపాధి అవకాశాలు కల్పించడంలేదు. దీంతో ఎంతో మేథస్సున్న యువత పొరుగు దేశాలకు పరుగులు తీస్తున్నారు. ఫలితంగా దేశానికి యువత సేవలు అందడం లేదు.

వారసత్వ నాయకత్వం పోతేనే అభివృద్ధి

– ఎస్.నారాయణరెడ్డి, జనతాపేట



దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉంది. అందుకు వారసత్వ నాయకత్వమే కారణం. చురుకైన వారికి, బాగా అక్షరాస్యులైన వారు రాజకీయాల్లోకి రావాలి. పారిశ్రామికవేత్తలు, రాజకీయ వారసత్వంగా వచ్చేవారు అధికంగా రావడంతో వారి స్వలాభాలను మాత్రమే చూసుకుంటున్నారు. ఈ దృక్పథం అన్నీ రాజకీయ పార్టీల్లో మారాలి. యువతకు అవకాశం ఇవ్వాలి.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

దగదర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దగదర్తిలోని దుర్గాభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణభగవాన్ విగ్రహాన్ని అందంగా అలంకరించి వేదికపై ఉంచి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం ఉట్టి మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.



అలంకరణలో కృష్ణుడి విగ్రహం

కావలి పట్టణం : పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని రైల్వే రోడ్డులో ఉన్న గీతామందిరం, పాతవూరు కృష్ణ మందిరం ఆలయాలకు భక్తులు ఉదయాన్నే పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించారు. పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుక నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారులతో ఉట్టి కొట్టించారు.



తహశీల్దారు కార్యాలయం వద్ద రంగు పేపర్లను అతికిస్తున్న దృశ్యం

పంద్రాగస్టుకు సర్వం సిద్ధం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో మంగళవారం జరగనున్న స్వాతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణలకు దిమ్మెలు, జెండా కర్రలు సిద్ధం చేశారు. వీటిని మూడు రంగుల పేపర్లతో అలంకరించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలకు షామియానాలు వేస్తున్నారు. మరోవైపు పాఠశాలలకు సెలవైనా విద్యార్థులను పిలిచి క్రీడల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.

తెరపై ఈనాడు

కావలి

మానస : ఫిదా

లత : లై

స్రవంతి : జయ జానకి నాయక

వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి



ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన దృశ్యం

కావలి

దగదర్తిలో చిరుజల్లులు

దగదర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దగదర్తిలో సోమవారం సాయంత్రం చిరుజల్లులు కురిశాయి. మండలంలో భారీ వర్షం కురవక పోవడంతో రైతులు పొలం పనులు మొదలు పెట్టలేదు. రెండు రోజులుగా మండలంలో వాతావరణం చల్లబడి సాయంత్రం చిరుజల్లులు కురుస్తున్నాయి. పంటలు సాగుచేసుకొనేందుకు భారీ వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

పక్కాగృహాల లబ్ధిదారులు నమోదు చేసుకోవాలి

కావలి పట్టణం: ప్రధాన మంత్రి ఆవాస యోజనలో పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు వెంటనే డిపాజిట్లు చెల్లించి నమోదు చేయించుకోవాలని పుర అధికారులు కోరారు. డిపాజిట్లు సకాలంలో చెల్లించకపోతే మంజూరైన ఇళ్లు రద్దు అవుతాయని పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

సిరిపురం (కావలి గ్రామీణం), న్యూస్‌టుడే: దివ్యాంగుల ముంగిట్లో ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో కావలి ఆర్టీసీ డీపో మేనేజర్ వై.సుష్మ ఆధ్వర్యంలో రాయితీ పాస్‌లను రాష్ట్ర ఐటీ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వెంకట్రావు దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవడం సమాజంలో అందరి బాధ్యతన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు బసవయ్యనాయుడు, రామకృష్ణ తదితరలు పాల్గొన్నారు.


బస్ పాసులు పంపిణీ చేస్తున్న వెంకట్రావు

దేవాలయాల్లో కృష్ణాష్టమి ఏర్పాట్ల సందడి



ఇస్కాన్ ఆలయంలో జగన్నాథ, సుభద్ర, బలభద్ర అలంకరణ

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరులోని శ్రీకృష్ణమందిరాలు సోమవారం శ్రీకృష్ణజన్మాష్టమి మహోత్సవ ఏర్పాట్ల సందడితో కనువిందుచేశాయి. మంగళవారం జరిగే శ్రీకృష్ణజన్మాష్టమి పూజలకోసం ఆలయాల నిర్వాహకులు తగుఏర్పాట్లు చేశారు. సాముహిక పూజల్లో పాల్గొనే భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మూలాపేటలోని శ్రీరుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ఈఉత్సవాల కోసం ఏర్పాట్లు ఆకట్టుకున్నాయి. అలాగే ఇస్కాన్ సిటీలోని ఇస్కాన్‌మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరం అధ్యక్షులు సుకదేవస్వామి నెల్లూరులో వివిధ పాఠశాలల్లో శ్రీకృష్ణజన్మాష్టమి విశిష్టతను వివరిస్తూ నిర్వహించిన భక్తికార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కామటి వీధిలోని సంతనగోపాల స్వామి మందిరం, రాజేంద్రనగర్‌లోని శ్రీమురళీకృష్ణమందిరం, భక్తవత్సలనగర్‌లోని శ్రీకృష్ణమందిరం, నిప్పోవెనుక ఉన్న హౌసింగ్‌బోర్డుకాలనీలోని కృష్ణమందిరాల్లో వేడుకల ఏర్పాట్లు కనువిందు చేశాయి. కొండాయపాళెం గేటు కూడలి సమీపంలోని శ్రీకృష్ణయోగమందిరం, వేదాయపాళెంలోని శ్రీగురువాయిర్ మహావిష్ణువు దేవస్థానం, మహాత్మగాంధీనగర్‌లోని శ్రీకృష్ణమందిరం, స్టోన్‌హౌస్‌పేటలోని భగవద్గీత మందిరం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకోసం చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఉట్టిమహోత్సవం వేడుకలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయాల ద్వారాలు పూల మాలలు, పుష్పులు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, HOMEO, PAINTS, BABY CARE CENTERS, FURNITURE FOR SALE, SWEETS, HOME DELIVERY, HOME APPLIANCES, GIVING, LOSS & FOUND, GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, MESS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

డీలర్లు/సబ్‌డీలర్లు కావలెను M.C బ్రాండ్ సోడా&కూల్‌డ్రింక్స్ మార్కెట్ చేయుటకు నెల్లూరు జిల్లాలో కావలెను. సంప్ర: ✆ 9966888922, 9989158520.

EDUCATION

గ్రూప్స్ JOB కావాలంటే IAS, గ్రూప్ I/II/IV VRO, VRA, SI, కానిస్టేబుల్స్, రైల్వేస్‌లో ఉద్యోగం 6 నెలల నుండి 12 నెలల ఆదర్శ లాంగ్‌టర్మ్ కోచింగ్ (ఆగష్టు 17 ఉ॥, 9 గం॥కు ప్రారంభం)తోనే సాధ్యం. ఆదర్శ VRC చాకలివీధి, నెల్లూరు. Cont: 93916 34466

REAL ESTATE

HOUSE FOR SALE

70 లక్షలకే 3 బెడ్‌రూమ్ డ్యూప్లెక్స్ హౌస్. 95 లక్షలకే 4 బెడ్‌రూమ్ ఇండివిడ్యూవల్ హౌస్ G+1. Opp: అపోలో హాస్పిటల్, రాంజీనగర్, 8th స్ట్రీట్, నెల్లూరు. ✆ 99890 60890

SHOP FOR SALE

నార్త్‌రాజుపాళెం సెంటర్‌లో వ్యాపారానికి అనువుగా ఉండే భవాని కాంప్లెక్స్‌లోని షాపులు మొత్తం / విడిగా అమ్మబడును. ✆ 89850 14255, 89781 19854

JOBS

Leading Manufactures Of ACPIS Looking for Nellore Location Marketing Executives (Exp. 2-5 Years) Candidates from Building Material Industry Preferred. Send Your Resume to: vijayawada@viva.co.in

నెల్లూరు నబీ ఇన్‌ఫ్రా నందు Job Executives, Managers కావలెను. Sal: 7 to 12+ Ins. Age: 23Y Above, Qua: 10 Above. Cont: 80967 84707, 81216 95027.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

HOME NEEDS

PEST CONTROL

హైదరాబాద్ పెస్ట్ కంట్రోల్ ISO సర్టిఫైడ్ & లైసెన్స్ కలిగిన ఏకైక సంస్థ చెదలు, బొద్దింకల శాశ్వత నివారణకు సంప్రదించండి. అభిరామ్ హోటల్ దగ్గర, నెల్లూరు. ✆ 0861-6457775, 90005 51888

శ్రీ దుర్గ పెస్ట్ కంట్రోల్ చెదలు నివారణకు సంప్రదించండి. ✆ 99510 09299 వాసనలేని మందు ఉపయోగించబడును.

MARRIAGE SERVICES

కళ్యాణమస్తు మ్యారేజ్‌లింక్స్ ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులాల హిందు, ముస్లిం, క్రిస్టియన్, 1వ, 2వ, లేట్ మ్యారేజ్ సంబంధాలకై ఫొటో, బయోడేటా వాట్సాప్. ✆ 99486 17156

అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే

వివరాలకు..

నెల్లూరు	80085 13290, 80087 09915
గూడూరు	80087 09910
సూళ్ళూరుపేట	90007 66031
నాయుడుపేట	80085 10776
వెంకటగిరి	80087 09910
కావలి	80080 01790, 80087 09912
ఆత్మకూరు	80087 09727
ఉదయగిరి	80085 51256

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ రాఘవేంద్ర జ్యోతిషాలయం: పవిత్ర క్షేత్రం కాశీలో వాక్కుసిద్ధి, మంత్రసిద్ధి పొందిన శ్రీ రాఘవేంద్ర సిద్ధాంతి గారు మీ బొటనవేలు, హస్తరేఖలు ద్వారా ఎటువంటి సమస్యలైనా శాశ్వత పరిష్కారం చూపబడును. శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. ✆ 96522 26193

PERSONAL INT. COURSES

TAILORING

మీకు టైలరింగ్ వచ్చా అయితే మీ ఇంటి వద్దే ఉంటూ టైలరింగ్ చేసుకొనే అవకాశం కల్పిస్తుంది మా ఫ్యాక్టరీ. ✆ 94406 40514, 0861-2330514

PEOPLE CARE

OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులు, కోమ స్థితి, అంతిమదశ వారికి ఆశ్రమంలో మెడికల్, ఫిజియో థెరపి సేవలు, మిని బైపాస్, NLR. ✆ 0861-6521666, 95424 45666

REAL ESTATE

FOR SALE
61000 sft College Buildings in 10 acres of Land Near Kavali, SPSR Nellore District.
✆ 9701008557, 9666694259

20 లక్షలకే 20 అం॥ ఇల్లు కొండాయపాళెం నందు, BV నగర్‌లో 18 అం॥ తూర్పు ఫేస్ ఖాళీ స్థలం, 11 అం॥ ఖాళీ స్థలం తక్కువ ధరకే కలవు. మీరు కోరిన ఏరియాలలో కోరిన ధరలలో ఇళ్లు, ప్లాట్లు కలవు. ✆ 72070 00444, 89777 91977

FLAT FOR SALE

ఫత్తేఖాన్‌పేట మెయిన్ రోడ్డు నందు 1550 Sft గల East ఫేసింగ్ గల 3BHK అమ్మబడును. కార్ పార్కింగ్ & GST Tax Free. ✆ 98852 11480

చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, నెల్లూరు, గూడూరు హైవే చిలుకూరు గ్రామం నందు 2&3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ Cell: 9845099672, 9493378732.

HOUSE FOR SALE

నెల్లూరు రామలింగాపురం బ్రాహ్మణవీధిలో 9 అం॥ రేకుల ఇల్లు అమ్మబడును. ✆ 99488 51557

PLOT FOR SALE

శ్రావణమాసం బంపర్ ఆఫర్: NH5కి పోర్టురోడ్డుకి అతిదగ్గర గల శ్రీ వెంకట ఆదిశ్రీ ఫామ్‌ల్యాండ్‌లో 15 అం॥ కేవలం 99001/- ఫామ్స్ మెయింటెనెన్స్ ఫ్రీ 3Y. రిజిస్ట్రేషన్ ఫ్రీ. ✆ 96426 32296

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నవాబుపేట నుండి 6 KM దూరంలో వెంటనే ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన DTCP ప్లాట్లు అంకణం 35 వేలకే అమ్మబడును. ✆ 76618 53505

నెల్లూరు త్యాగరాజునగర్ 1వ వీధి నందు 60 అంకణాల స్థలం సౌత్ ఫేసింగ్ అమ్మనమునకు కలదు. Cont: 99660 98554

నెల్లూరు సిటీ కార్పొరేషన్ లిమిట్స్‌లో వెంటనే ఇళ్లు కట్టుకోవడానికి ఇళ్లకు దగ్గరలో ప్లాట్లు ఇన్‌స్టాల్‌మెంట్‌లో అతి తక్కువ ధరలకే కలవు. ✆ 93472 42971

నెల్లూరు నగరంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి ఎదురుగా కృష్ణ చైతన్య కాలేజికి ఆనుకొని Gated Community Ventureలో తక్కువ ధరకే 16 1/2, 20 అం॥ల ప్లాటు అమ్మబడును. వాయిదాల సౌకర్యం కలదు. ✆ 70930 11018, 97006 22733

NH5కు సమీపంలో సింహపురి హాస్పిటల్ దగ్గర నారాయణ మెడికల్ కాలేజి వద్ద 108 అంకణముల క్లియర్ టైటిల్‌తో అతి తక్కువ రేటులో అమ్మబడును. ✆ 91333 45295.

నెలకు 20,000 EMI 30 నెలలు సదుపాయంతో NH5కి దగ్గరలో విక్రమ సింహపురి యూనివర్శిటికి చేరువలో మరియు కోడూరు బీచ్ రిసాట్‌కి ఆనుకొని స్పెషల్ Instalmentలో ప్లాట్స్ కలవు. ✆ 90146 84958, 91333 45292

ప్లాట్లు కొనబడును హరనాథపురం గోమతినగర్ కావేరినగర్ మరియు నెల్లూరు బిట్ I & II సిటీ లేఅవుట్‌లోని ఇల్లు స్థలములు స్పాట్ రిజిస్ట్రేషన్ పద్ధతిలో కొనబడును. ✆ 98483 91166, 96184 09281.

నెల్లూరు నగరంలో ఆధునికంగా నిర్మించబడుచున్న ట్యాంక్ బండ్‌కి దగ్గరలో మరియు కోడూరు బీచ్‌కు ఆనుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో తక్కువ ధరకే ఫామ్ ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. ✆ 97006 22733, 70930 11018

ప్లాట్ సెం॥ 2,50వేలు మాత్రమే నెల్లూరు టౌన్‌కి 10 KMలో హైస్కూల్, బ్యాంక్స్, ఇళ్ల మధ్యన 24 గం॥ల రవాణా సౌకర్యంతో కలవు. ప్రతి ప్లాట్ బుకింగ్‌పై బ్యాంకాక్ టూర్. ✆ 88868 88843

TO-LET

నెల్లూరు చిల్డ్రన్స్‌పార్కు మెయిన్ రోడ్డు కృష్ణ మందిరం వెనుక వీధిలో 3BH House అద్దెకు కలదు. & "Car Parking" ✆ 94402 06895, 99005 59103

20 సం॥రాలుగా నడుపబడుచున్న టైలరింగ్ షాపు బాడుగకు లేదా లీజుకు ఇవ్వబడును. Opp: భవానిశిల్క్స్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. టైలర్ షాపులకు మరియు ఆఫీసులకు అనుకూలం. ✆ 95815 68899, 99597 04866

COMMERCIAL

భవనము బాడుగకు ఇవ్వబడును

గూడూరు, మోతిమహల్ రోడ్డు (గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా) అన్ని వసతులు (జనరేటర్, నీరు మరియు కరెంట్) కలిగిన విశాలమైన కమర్షియల్ భవనము Ist ఫ్లోర్ 1100 SFT, IInd ఫ్లోర్ 2300 SFT విస్తీర్ణము గలది బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, సూపర్‌మార్కెట్‌లకు, ఇన్సూరెన్స్ ఆఫీసులకు పూర్తిగా అనువైనది. పూర్తిగా గాని/విడివిడిగా గాని బాడుగకు ఇవ్వబడును.

విశాలమైన పార్కింగ్ వసతి కలదు

CONT : 95737 11276, 08624-251933

WANTED

Retired Couple seeking 3 BHK ready to move in new apartment or duplex house in Magunta Layout for 15K- 20K/month. Ph: 77996 90002, 98490 26154

JOBS

Home Loan Marketing Agents, for leading home fin Ltd if Salary or Commission on based in Nellore Dist. If Salary 10K+ Commission. ✆ 99665 78118

A Well Reputed IBM Based Branch Tirupati Looking for Candidates (Any Degree) Only (M) Below 30 (Un Married), (12,000-14,000 Earnings & Free Room) ✆ 99854 14206.

Hyd 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వై॥ కావలెను. జీ॥ 9000-14000/- రూం+భోజనం ఫ్రీ చదువులేకున్నా ✆ 8187842675/ 9010995511.

కావలిలో మా సెల్‌ఫోన్ షోరూం నందు పనిచేయుటకు సెల్‌ఫోన్ మెకానిక్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. ✆ 70138 58123

కనకదుర్గ ఫైనాన్స్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న క్యాషియర్, ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. (M/F). ✆ 96526 70022, 99511 44304

అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్ (పురుషులు) కావలెను. టైమింగ్స్: 9 to 6 pm. జీతం: 9000/- గమనిక: మాకు ఆఫీసు లేదు. ధనలక్ష్మిపురం ✆ 99636 30236

ప్రముఖ బ్రాండెడ్ ఐస్‌క్రీం షాపునందు ఫుల్‌టైం/ పార్ట్‌టైం పని చేయుటకు యువకులు కావలెను. Cont: 83418 60229, 79890 27935

ప్రముఖ పక్షపత్రికకు చురుకైన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్- అర్హత: ఇంటర్ - డిగ్రీ, Age: 20 - 30 సం. లోపు. స్వంత 2 వీలర్. ✆ 98481 13036, 99891 13036.

శ్రీకాకుళంలోగల క్యాంటీన్ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ వంట మాస్టర్స్ మరియు అసిస్టెంట్స్ కావలెను. (వసతి భోజన సౌకర్యం కలదు) సం॥ 9502185060.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

D.V.S.గిరి ITI నాయుడుపేట. Wanted Instructors for Electrician Trade. Qly: B.Tech. 91601 00001, 91601 20001

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

వేదవిద్యాసాధనా పరిషత్‌వారిచే కార్తీక పౌర్ణమి కాశీ క్షేత్రములో రుద్రాభిషేకం & హోమం ప్రత్యక్ష, పరోక్ష పద్ధతిలో నిర్వహించబడును. Ph: 9794366569.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



మెట్లు ఎక్కే మార్గంలో.



చిందర వందరగా..

పొంచి ఉన్న ప్రమాదం

ఎప్పుడు ఏ తీగ కాలి విద్యుదాఘాతం ఏర్పడుతుందో. ఏ తీగ తగలి ఎవరి ప్రాణాలు తోడేస్తుందో. గూడూరు పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో ప్రస్తుత పరిస్థితి ఇది.. వైద్యశాలలో ఎటు చూసినా వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న తీగలే దర్శనమిస్తుంటాయి. ప్రతి రోజూ ఇక్కడ వైద్యం కోసం 200 మందికి తగ్గకుండా రోగులు వస్తూపోతూంటారు. ఆసుపత్రిలోనే ఉండి చికిత్స పొందేవారు మరో 100 వరకు ఉంటారు. వీరంతా ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి. గతంలో స్టోర్‌రూం, రక్త పరీక్ష కేంద్రంలో రెండు పర్యాయాలు విద్యుదాఘాతాలు ఏర్పడినా అధికారుల చర్యలు మాత్రం శూన్యం. ఆసుపత్రిలో వివిధ విభాగాల వద్ద ప్రమాదకరంగా ఉన్న ఈ విద్యుత్తు తీగలే అందుకు నిదర్శనం. - ఈనాడు, నెల్లూరు

- న్యూస్‌టుడే, గూడూరు రూరల్



బ్లడ్‌బ్యాంకు వద్ద..



డ్యూటీ డాక్టర్స్ గది వద్ద...



ఎమర్జెన్సీ వార్డు వద్ద

ఆస్తులపై గురి

(మొదటిపేజీ తరువాయి) వచ్చిన నగదు ఎటువైపు మళ్లించారు? ఇలాంటి కోణంలో మూడు రోజుల విచారణ జరిగినట్టు తెలిసింది. ప్రధానంగా కేవలం జిల్లాకు సంబంధించిన కొద్ది మంది నేతలకు బెట్టింగ్ వ్యవహారంతో లింకులు ఉన్నట్లు తెలిసింది. పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసిన షంషీర్ ఒక అధికార పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేకు సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. షంషీర్ ద్వారా పెద్ద స్థాయిలో ఉన్న నాయకులు కొందరు బెట్టింగ్ వ్యవహారాలను నడిపినట్లు తెలిసింది.

- కేసు విచారణలో భాగంగా పోలీసులు ఇంకా ఎవరికి లింకులు ఉన్నాయి? అనే వివరాలను సేకరించే కంటే వచ్చిన మొత్తాన్ని ఎక్కడికి మళ్లించారనే విషయంపైనే ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిసింది. రూ.కోట్ల మొత్తం బెట్టింగ్ రూపేణా చేతులు మారినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇంత పెద్ద మొత్తం లావాదేవీలు బ్యాంకులతో సంబంధం లేకుండా.. కేవలం నగదు రూపేణా ఎలా మార్చుకున్నారనే దానిపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది.
- కృష్ణసింగ్, ఇతర బుకీల ఆర్థిక పరిస్థితి గురించి కూడా పోలీసులు అంచనాకు వచ్చారని సమాచారం. కొనుగోలుకు సంబంధించి పెద్ద మొత్తం వెచ్చించారు. ఇంత మొత్తం కేవలం బెట్టింగ్ మినహా.. ఇతర వ్యాపారాలు ఏవీ లేవని పోలీసు విచారణలో అంగీకరించారు. అవన్నీ అక్రమ సంపాదనతో వచ్చినవని పోలీసులు అంచనా వేస్తున్నారు. దీనిపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై మల్లగుల్లాలుపడుతున్నారు.
- బెట్టింగ్ వ్యవహారంలో గుంటూరుకు చెందిన బుకీలతో ఇక్కడికి లింకులు ఉన్నాయని పోలీసులు అనుమానిస్తున్నారు. కృష్ణసింగ్ విచారణలో భాగంగా గుంటూరుకు చెందిన బుకీలను కూడా పోలీసులు విచారణ కోసం తీసుకువచ్చినట్లు తెలిసింది. అక్కడ కూడా భారీ మొత్తంలో బెట్టింగ్ జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం లభించింది.

విచారణకు సరిపోని వ్యవధి

క్రికెట్ బెట్టింగ్ కేసులో పోలీసులకు కోర్టు అధికారికంగా మూడు రోజుల వ్యవధి ఇచ్చింది. ఇందులో శనివారం ఉదయం 10 గంటలకు కోర్టు నుంచి అదుపులోకి తీసుకున్న పోలీసులు వైద్య పరీక్షలు పూర్తి చేసి విచారణ ప్రారంభించేప్పటికి మధ్యాహ్నం రెండు గంటలైంది. శనివారం ఉదయం సాయంత్రం అయిదు గంటలకు కచ్చితంగా జైలుకు అప్పగించాల్సి ఉంది. దీంతో మధ్యాహ్నం 12 గంటల తర్వాత నుంచే జైలుకు అప్పగించే ప్రక్రియను పోలీసులు ప్రారంభించారు. ముందుగా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ వైద్య పరీక్షల అనంతరం.. ఎలాంటి గాయాలు ఒంటిపై లేవన్న ధ్రువీకరణ పత్రాన్ని తీసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా జైలుకు తీసుకెళ్లారు. దీంతో మూడు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది. మిగిలిన నలుగురు బుకీల కోసం పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు. వారిని కూడా కస్టడీకి తీసుకుని విచారించిన తర్వాత ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై ఆలోచన చేయాలని నిర్ణయానికి వచ్చారు.

- తెదేపా నేతలతో సన్నిహితంగా ఉంటున్న బ్రహ్మనాయుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. అతను కూడా బెట్టింగ్ వ్యవహారంలో కీలకంగా ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అతని నుంచి ఎలాంటి సంచలనాలు బయటకు వస్తాయనే కోణంలో పోలీసులు ఆలోచిస్తున్నారు. శనివారం కేవలం జైలు నుంచి కస్టడీకి తీసుకున్న అయిదుగురు బుకీలపైనే దృష్టి కేంద్రీకరించారు. వారిని తిరిగి జైలుకు అప్పగించటంతో ఇక బ్రహ్మనాయుడు విచారణ మొదలుకానున్నట్లు సమాచారం.

పారదర్శకంగా బెట్టింగ్ కేసు విచారణ:ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి) ఇప్పటి వరకు జరిగిన విచారణలో సమాచారం రాలేదని తెలిపారు. సోమవారం ఆయన 'ఈనాడు'తో మాట్లాడుతూ కేసుకు సంబంధించి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. ఇదే విషయమై నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందించారు. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఒక ఎమ్మెల్యేకు రూ.40 లక్షలు అందినట్లు ఆరోపణలు ఉన్నాయని, అందులో పేరు లేకున్నా బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి ఒక అనుచరుడు కావటంతో ప్రజలు తనను అపార్థం చేసుకునే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని నిజాలను తేల్చాలని కోరారు. వైకాపా ఎమ్మెల్యేల్లో ఎవరైనా డబ్బు తీసుకుని ఉంటే పోలీసులు కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై ఉక్కుపాదం మోపిన తొలి ఎస్పీగా రామకృష్ణను అభినందిస్తున్నట్లు వినతిపత్రంలో ప్రస్తావించారు.

16నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఏఐజీడీఎస్‌యూ పిలుపు

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగుల జీతభత్యాల సవరణలకు వేసిన శ్రీకమలేష్ చంద్ర కమిటీలోని సానుకూల అంశాలను అమలు పరచాలని, జీడీఎస్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్(ఏఐజీడీఎస్‌యూ) అనేక పోరాటాలు చేస్తోందని ఆ సంఘ నెల్లూరు డివిజన్ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మాత్రం గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించడం లేదని, ఇందుకు నిరసనగా ఈనెల 16 నుంచి ఏఐజీడీఎస్‌యూ సమ్మె చేపడుతుందని, దీన్ని గ్రామీణ తపాలా ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత తపాలా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి దుడ్డు రమేష్‌బాబు, ఆ సంఘం కోశాధికారి సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఐజీడీఎస్‌యూ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్

ఎన్‌సీసీ క్యాడెట్లకు వ్యాధులపై అవగాహన

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నగరంలోని రంగనాయకులపేట సెయింట్ పీటర్స్ పాఠశాలలో జరుగుతున్న 7వ ఎన్‌సీసీ క్యాంపులో భాగంగా సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య విద్య అధికారి జోసఫ్ పాల్గొని సీజనల్ వ్యాధులు, ఎయిడ్స్, లెప్రసీ తదితర వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఆర్ వ్యాక్సిన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు కల్నల్, పాస్‌బోలా, ఏకే వర్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు, ప్రభాకర్‌రావు, నరేంద్రబాబు, నాగరాజు, సురేష్, రామన్, వైద్య సిబ్బంది రాజేష్, లక్ష్మీతులసీ తదితరులు పాల్గొన్నారు.


నిధుల కక్కుర్తి .. పనులు అసంపూర్తి

- నాయుడుపేట మండలం పండ్లూరు ప్రాథమికోన్నత పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థానికంగా ఉన్న నిర్వహణ కమిటీ సహాయంతో గుత్తేదారు పనులు చేపట్టారు. భవనం పనులు పునాదుల వరకు చేసి రూ.2లక్షల నిధులు డ్రాచేశారు. మరో గదికి రూ.4లక్షలు తీసుకొని స్లాబ్‌దశ వరకు నిర్మించి వదిలేశారు. ఈ రెండు పనులకు రూ. మూడు లక్షల వరకు ఖర్చుచేసినట్లు తెలిసింది. చేసిన కొద్దిపాటి పనుల్లోనూ నాణ్యత కొరవడింది. ఇదే మండలంలో కాపులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి ముందస్తుగా పాఠశాల నిధుల నుంచి కొంత మొత్తం డ్రాచేసి అసంపూర్తిగా వదిలేశారు. అక్కడ ప్రధానోపాధ్యాయిని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది.
- చిట్టమూరు మండలం కుమ్మరిపాళెం పాఠశాల అదనపు తరగతి నిర్మాణం కోసం రూ.4 లక్షలు ఖర్చు చేసి స్లాబ్‌వరకు పూర్తిచేశారు. ఎల్లూరు పాఠశాల గదికి రూ.5లక్షలు డ్రాచేసి భవనం గోడల వరకు నిర్మించి ఆపేశారు. ఇదేవిధంగా అద్దెపూడిలో రూ.5లక్షలు ఖర్చుచేసి స్లాబ్‌వరకు పనులు చేసి అసంపూర్తిగా భవనాన్ని వదిలేశారు. ఈ పనులన్నింటికీ అధిక మొత్తంలో పాఠశాలల ఖాతాల నుంచి నిధులు డ్రాచేశారు.
- బాలాయపల్లి మండలం జయంపు ఉన్నత పాఠశాలలో మూడు అదనపు తరగతి గదుల నిర్మాణానికి నాలుగేళ్ల కిందట రూ.10 లక్షల వరకు ఖర్చు చేసిన గుత్తేదారు చివరికి స్లాబ్‌వరకు నిర్మించి అర్ధంతరంగా నిలిపేశారు. మిగిలిన కొద్దిపాటి ఎస్ఎస్ఏ నిధులను విద్యాశాఖ వెనక్కి తీసుకొంది.
- వెంకటగిరి మండలం అమ్మపాళెం గ్రామ సమీపంలో జడ్పీ ఉన్నత పాఠశాలకు మూడు తరగతి గదులు నిర్మించారు. రెండోవిడతగా పైభాగంలో నాలుగు తరగతి గదుల నిర్మాణానికి రూ.20 లక్షల వరకు నిధులు ఖర్చు చేశారు. ఇక్కడ కూడా పనులను అసంపూర్తిగా వదిలేశారు.
- మండల కేంద్రం ఆల్లూరు ఆర్‌డీఆర్ కాలనీలో నాలుగేళ్ల కిందట పాఠశాల అదనపు తరగతి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు ఖర్చు చేశారు. చివరికి గోడల దశ దాటలేదు.

(మొదటిపేజీ తరువాయి) నిధులు డ్రాచేసి దుర్వినియోగం చేశారు.

అన్నిచోట్లా గోడల వరకే పనులు

జిల్లాలో 216 తరగతి గదులకుగాను 104 పూర్తి చేశారు. మిగిలిన 112 గోడలు, స్లాబ్‌ల వరకు నిర్మించి వదిలేశారు. ఒక్కో తరగతి గదికి ఎస్ఎస్ఏ రూ. 5లక్షల వరకు కేటాయించింది. భవనం పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా అంచనాలు అప్పట్లో వేశారు. పునాదులు, గోడలు స్లాబ్‌వరకు చేసే పనుల్లో రెండో రకం ఇసుక, కంకర, సిమెంటు, స్టీల్ వినియోగించడం ద్వారా గుత్తేదారునికి 50 శాతం వరకు మిగులుబాటు ఉండే వీలుంది. తరువాత కిటికీలు, తలుపులు, ఫ్లోరింగ్ , టైల్స్‌వంటి పనులన్నీ సామగ్రి కొనుగోలుకు సంబంధించినవి కావడంతో ఇందులో గుత్తేదారునికి ఆశించిన స్థాయిలో ఆదాయం ఉండదు. అందువల్ల ఎక్కువ పాఠశాలల భవనాలను గుత్తేదారులు అసంపూర్తిగా వదిలేశారు. నిధులను పాఠశాలల ఖాతాలు నుంచి భారీగా డ్రాచేసి దుర్వినియోగం చేశారు. ఇందులో ఇంజినీరింగ్ శాఖ పరిధిలోని కొందరు అధికారులు భారీగా పర్సంటేజీలు అందడం వల్లనే పనుల్లో అవకతవకలు జరిగి చివరికి నిధుల కొరతను సమస్యగా చూపించారు. అసంపూర్తి భవనాల మిగిలిన సొమ్మును ఆయా ఖాతాల నుంచి గత ఏడాది ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. నిధులను ఖాతాల వారీగా పరిశీలించి ఎంత పని జరిగింది, ఎన్ని నిధులు చెల్లించారో దర్యాప్తు చేస్తే అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.


కాపులూరు పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు

ఇంజినీరింగ్ అధికారులతో చర్చిస్తా

– వెంకటరమణ, ఇన్‌ఛార్జి పీవో, ఎస్ఎస్ఏ

అసంపూర్తిగా ఉన్న భవనాల గురించి ఇంజినీరింగ్ అధికారులతో చర్చిస్తా. ఇటీవలే ఇన్‌ఛార్జిగా బాధ్యతలు తీసుకున్నా. వివరాలు తెలుసుకొని ఎంత మేరకు నిధులు ఖర్చు చేశారు, జరిగిన పనుల వివరాలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారుల నుంచి తెప్పించుకొని పరిశీలించడం జరుగుతుంది.

కిరోసిన్ ఆవిరవుతోంది!

(మొదటిపేజీ తరువాయి) సంబంధించి కిరోసిన్‌ను మాత్రం అన్ని చౌక దుకాణాలకు కేటాయించి సరఫరా చేసింది. పంపిణీ చేయమని కానీ చేయవద్దనీ కానీ జిల్లాస్థాయి అధికారులు గానీ, డీలర్లకు గానీ ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు.

డీలర్లకు భారం

కిరోసిన్ పంపిణీ విషయంలో కొనసాగుతున్న అస్పష్టత కార్డుదారులకు శాపంగా, డీలర్లకు భారంగా మారింది. జూన్ నెల కోటా విడుదలైన ఒక్క రోజే బయోమెట్రిక్‌లో కిరోసిన్ కోటా కనిపించింది. ఆ తరువాత కోటా కనిపించకపోవడంతో పంపిణీ ఆగిపోయింది. ప్రతి డీలరు వద్ద వందలాది లీటర్ల కిరోసిన్ అలాగే మిగిలిపోయి ఉంది. జూన్ నెల ఒక్క రోజు తప్ప ఇప్పటివరకు అటు కార్డుదారులకు అందక, ఇటు తిరిగి ప్రభుత్వం వద్దకు చేరక డీలర్ల వద్దనే ఉండిపోయింది. కిరోసిన్‌కు కాస్త గాలి తగిలినా కొంతమేర ఆవిరవుతుంది. తమ వద్ద ఉన్న సరకు ఎక్కడ ఆవిరవుతుందో, ఆ నష్టం తమకు భారంగా మారుతుందోనని డీలర్లు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ఇంకా 2.73 లక్షల లీటర్ల కిరోసిన్ మిగిలి ఉండటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జులై నెలలో కిరోసిన్ కోటా ఇవ్వలేదు. కనీసం జూన్‌లో మిగిలిన కిరోసిన్‌ను జులైలోనైనా పంపిణీ చేసేందుకు అనుమతులు ఇవ్వలేదు. కార్డుదారులు మాత్రం బియ్యం తీసుకునేటప్పుడు కళ్ల ముందు కనిపిస్తున్న కిరోసిన్‌ను ఇవ్వమని డీలర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. ప్రతినెలా తమకు ఇవ్వాల్సిన కిరోసిన్ ఏదంటూ కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటనలూ ఉన్నాయి. అటు కార్డుదారులకు సమాధానం చెప్పలేక డీలర్లు సతమతమవుతున్నారు. కిరోసిన్ కోసం తాము కట్టిన డీడీలు సరకు రూపంలో డ్రమ్ముల్లోనే ఉండని, అప్పు తెచ్చి డీడీలు కట్టామని, వడ్డీ కూడా తమకు భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


డీలర్ల వద్ద సరకులు తీసుకుంటున్న కార్డుదారులు

- **దుత్తలూరు మండలంలోని ఒక డీలరుకు జూన్ నెలకు సంబంధించి 285 లీటర్ల కిరోసిన్ మంజూరైంది. మొదటి రోజు లబ్దిదారులకు 78 లీటర్లు పంపిణీ చేశారు. రెండవ రోజు నుంచి పంపిణీ నిలిపివేయమని ఆదేశాలు రావటంతో నిలిపివేశారు. మూడు నెలల నుంచి అతని వద్ద మిగిలిన 207 లీటర్ల కిరోసిన్ అలాగే నిల్వ ఉంది. ఎండకు ఆరుబయట ఉన్న కిరోసిన్ కొంతమేర ఆవిరవుతుండటంతో సంబంధిత డీలరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**
- **కావలి పట్టణ పరిధిలోని సుజాత నగర్‌లో సుమారు 60కు పైగా గిరిజన కుటుంబాలు ఉన్నాయి. ఆ కాలనీలో తరచూ విద్యుత్తుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో వీరికి ప్రభుత్వం ఇచ్చే కిరోసిన్ ఎంతో ఉపయోగపడేది. మూడు నెలల నుంచి ప్రభుత్వం కిరోసిన్ నిలుపుదల చేయడంతో ఆ కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్నారు.**
- **ఉదయగిరి ఎస్టీకాలనీకి చెందిన చవుటూరి అంకమ్మకు గ్యాస్ లేదు. కూలి పని చేసుకున్న ఈ కుటుంబానికి చౌక దుకాణం నుంచి ఇచ్చే బియ్యంతోపాటు కిరోసిన్ ఎంతో అవసరం. ఇటీవల వరకు కిరోసిన్ ప్రభుత్వం అందజేస్తుండటంతో కట్టెల పొయ్యి మీదే వంట చేసుకునేవారు. కిరోసిన్ పంపిణీ ఆపివేయడంతో ఆ కుటుంబం తీవ్ర అవస్థలు పడుతోంది. ఈ కాలనీలో అంకమ్మ కాకుండా మరో 15 కుటుంబాలు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.**
- **కోట మండలం గూడలికి చెందిన లక్ష్మమ్మకు ప్రతినెలా కిరోసిన్‌తో వంట చేసుకోవడానికి, విద్యుత్తుకు అంతరాయం ఏర్పడినప్పుడు దీపం వెలిగించుకోవడానికి ఎంతో ఉపయోగపడేది. ప్రభుత్వం పంపిణీ చేయకపోవడంతో దిక్కుతోచక అవస్థలు పడుతోంది.**

పంపిణీపై రాని స్పష్టత...

కిరోసిన్ తీసుకునేందుకు ఎవరు అర్హులనే విషయమై ఇంకా అధికారులకు ఎలాంటి స్పష్టత రాలేదు. అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆయిల్ కంపెనీల నిబంధనల మేరకు గుడిసెలో నివాసం ఉన్న వారికి కనెక్షన్లు ఇచ్చేది లేదని ఏజెన్సీలు స్పష్టం చేశాయి. దీని ప్రకారం గుడిసెలో ఉన్న కార్డుదారులే కిరోసిన్ తీసుకునేందుకు అర్హులవుతారు. గుడిసెల్లో నివాసం ఉంటున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. కొందరు డీలర్ల పరిధిలో 10 నుంచి 20 లోపు కుటుంబాలే ఉంటున్నాయి. ఆ కుటుంబాలకే కిరోసిన్ ఇస్తే మిగిలిన వందలాది లీటర్లు ఏం చేయాలన్న డీలర్ల ప్రశ్నకు స్పష్టమైన సమాధానం రావటంలేదు.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలి

– ధర్మారెడ్డి, డీఎస్‌వో

డీలర్ల వద్ద నిల్వ ఉన్న కిరోసిన్ పంపిణీకి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది. గుడిసెల్లో నివసించే వారితోపాటు గ్యాస్ కనెక్షన్లు లేవని నిర్ధారణ అయిన వారికి మాత్రమే కిరోసిన్ అందించే అవకాశాలున్నాయి. డీలర్ల వద్ద ఉన్న కిరోసిన్‌ను పంపిణీ చేసేలా తగిన చర్యలు తీసుకుంటాం. పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూస్తాం.



జాతి నేతలు.. గ్రామీణుల దైవాలు

- గాంధీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలు ఏర్పాటు
- ఆదర్శంగా నిలుస్తున్న ఆర్.సి.పాలెం వాసులు

గ్రామస్వరాజ్యానికి చిహ్నంగా నాలుగేళ్ల నుంచి ఆగ్రామం నిలుస్తోంది. జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొందింది. స్థానిక పరిపాలనకు చిహ్నంగా మారింది. గాంధీ చూపిన బాటలో పయనిస్తోంది. ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా అమలుచేస్తున్నారు. అయితే వీరు దేశభక్తిలోనూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న నేతలను స్మరిస్తున్నారు. వారి పోరాటానికి గుర్తుగా నాటి నేతల విగ్రహాలను గ్రామంలో ఏర్పాటుచేశారు. 50 సంవత్సరాల క్రితమే గాంధీ విగ్రహం ఏర్పాటుచేశారు. 20 సంవత్సరాల క్రితం పోరుపానికి నిదర్శనంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని కొలువుదీర్చారు. గ్రామంలోకి అడుగిడగానే సెల్యూట్ చేస్తున్న చంద్రబోస్ విగ్రహం కనిపిస్తోంది. పాఠశాలకు ఎదురుగా బోసి నవ్వుల గాంధీ విగ్రహం స్ఫూర్తి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ విగ్రహాలు సామాన్య వ్యక్తులు ఏర్పాటుచేయడం విశేషం. దశాబ్దాలైనా నిత్యనూతనంగా కనిపించేలా విగ్రహాలను తీర్చిదిద్దుకుంటున్నారు. వారి జయంతి, వర్ధంతి, స్వాతంత్ర్య పండగలను జరుపుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారే మండలంలోని ఆర్.సి.పాలెం గ్రామస్థులు. వీరి దేశభక్తిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, కావలి



విగ్రహం ఏర్పాటుచేసిన సుబ్బయ్య (పాతచిత్రం)



ఆర్.సి.పాలెంలో గాంధీ విగ్రహం

మండలంలోని రాజువారి చింతలపాలెం(ఆర్.సి.పాలెం) నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దులో ఉంది. 1966లో అప్పట్లో ఆదివాసీఅభివృద్ధిగా పనిచేస్తున్న సన్నం సుబ్బయ్యకు స్వాతంత్ర్య ఫలాలు అందించిన జాతీయ నాయకులంటే ఎంతో అభిమానం. నాడు గ్రామంలో కల్లు తాగేవారు అధికంగా ఉండేవారు. వారిని గాంధీ ఎవరంటే మాకు తెలియదని సమాధానం వచ్చేది. దీంతో కల్లు తాగే వారికి గాంధీ గురించి తెలియజేయాలని తన సొంత ఖర్చులతో గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కనే గాంధీ విగ్రహం ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం సుబ్బయ్య లేకపోయినా ఆయన వేసిన జాతీయ స్ఫూర్తి కొనసాగుతోంది. నాటి నుంచి నేటి వరకు గాంధీ విగ్రహం గ్రామానికి తీపిగుర్తుగా మారింది. బోసి నవ్వులతో, కర్ర పట్టుకుని ఉండే విగ్రహాన్ని గ్రామంలోని యువత, రమణమూర్తి కలిసి గాంధీ జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకుంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు గాంధీని స్మరించుకుంటారు. ఈ కార్యక్రమాలకు సర్పంచ్ గుంటూరు మల్లికార్జున చేయూత ఇస్తున్నారు.

ముఖద్వారంలో సుభాష్ చంద్రబోస్



నియోజకవర్గ కేంద్రమైన కావలి నుంచి ఆర్.సి.పాలెం గ్రామంలోకి వెళ్లేందుకు రోడ్డు మలుపు తిరగగానే బోసినవ్వుల వద్ద పోరుపానికి మారుపేరుగా నిలిచిన సుభాష్ చంద్రబోస్ విగ్రహం దర్శనమిస్తోంది. ఈ విగ్రహాన్ని చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి నిర్మించారు. చంద్రశేఖర్‌రెడ్డి సొంతూరు ఆర్.సి.పాలెం కాకపోయినా కొద్ది రోజులు ఇక్కడ ఉండటంతో గ్రామంలో వెనుకబాటుతనం ఉండ దాన్ని చూసి తట్టుకోలేకపోయారు. ఎంతో కొంత అభివృద్ధి చేయాలని తపించేవారు. గ్రామ స్వాతంత్ర్య వీరుల గురించి తెలియజేయాలనుకున్నారు. సొంత నిధులతో బోస్ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. తన ఆశయానికి సహకారం లభించక గ్రామం నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుత తరం వారు విగ్రహం చెక్కు చెదరకుండా కాపాడుకుంటున్నారు. జయంతి, వర్ధంతి వేడుకల్లో వారి పోరాటాలను గుర్తుకు తెచ్చుకుంటున్నారు. జాతి నేతల త్యాగఫలాలను భావితరాలకు తెలియజేస్తున్నారు.

నాటి నేతల త్యాగాలకు గుర్తుగా..



సుధీర్‌నాయుడు



రెడ్‌క్రాస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహం

నియోజకవర్గ కేంద్రమైన కావలి పట్టణంలో రెడ్‌క్రాస్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో అడుగిడగానే గాంధీ తాత విగ్రహం దర్శనమిస్తోంది. వీటిని సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు ఏర్పాటుచేశారు. 12 సంవత్సరాల క్రితం కావలిలో ఒక్క గాంధీ విగ్రహం కూడా లేదు. గాంధీ జయంతి, స్వాతంత్ర్య దినోత్సవం రోజు వారికి నివాళులు అర్పించాలంటే చిత్రపటాలకే వేసేవారు. దీంతో సుధీర్‌నాయుడుకి బాధ కలిగింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజు మండలంలోని ఆర్.సి.పాలెంలో ఉన్న విగ్రహానికి నివాళులు అర్పించి వచ్చారు. కావలిలోనూ విగ్రహం ఏర్పాటుదిశగా ప్రయత్నిస్తుండగా ఆర్యవైశ్యులు ముందుకొచ్చి విగ్రహం ఏర్పాటుచేశారు. దీంతో సుధీర్‌నాయుడు రెడ్‌క్రాస్, మండల పరిషత్ కార్యాలయం వద్ద విగ్రహాలు ఏర్పాటుచేశారు. స్వాతంత్ర్య సమరయోధులను మరిచిపోకుండా వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చేవారికి గాంధీ దర్శనమివ్వాలని ఏర్పాటుచేసినట్లు సుధీర్‌నాయుడు తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య ఫలాలు అందించిన జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు.

సర్వజనుల సౌభాగ్యం.. అసలైన స్వాతంత్ర్య ఫలం



- అన్నదాతలకు ఏదీ చేయూత
- బిక్కుబిక్కుమంటున్న బాల్యం
- ఆడవాళ్లు నిర్భయంగా తిరిగే రోజెన్నడు
- నిర్వీర్యమవుతున్న యువత

న్యూస్‌టుడే, పెళ్లకూరు, నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట, వైద్యం, వీఆర్సీ కూడలి

బాలలు, యువత, మహిళలు, అన్నదాతలు.. వీరే జాతి సంపద. వీరు బాగుంటేనే సమాజాభివృద్ధి, తద్వారా దేశ ప్రగతి సాకారమవుతాయి. అధికారులు మొదలుకొని పాలకుల వరకు అవిగో స్వాతంత్ర్య ఫలాలు.. ఇదిగో వాటి ఆనవాళ్లు అంటూ ఏడాదికోసారి వచ్చే పంద్రాగస్టు పండుగలో వేదికలెక్కి ఉపన్యసిస్తున్నారు. ఏవీ అవి చూపండి అనే ప్రశ్నించే వారు లేకపోవడంతో వారి ప్రసంగాలు అలా సాగిపోతున్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా సర్వజనులకు స్వాతంత్ర్య ఫలాలు అందడం లేదు. దేశాభివృద్ధికి కీలకమైన నాలుగు ప్రధానాంగాలు ఏటా కునారిల్లుతున్నాయి. చేయూత కరవై చతికిలపడుతున్నాయి. అయిదేళ్లకోసారి ఎన్నికల పండుగ, నాయకుల సందడి వచ్చిపోతున్నాయోగానీ.. పేదల బతుకుల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండటం లేదు.

\- న్యూస్‌టుడే, పెళ్లకూరు



బాల్యానికి భరోసా ఏదీ

నేటి బాలలే రేపటి పౌరులు. మరి వీరికి ప్రభుత్వం నుంచి అరకొర చేయూతే అందుతోంది. పౌష్టిక ఆహారం, విద్య, వైద్యం.. ఈ మూడు సేవలు నామమాత్రంగా అందుతున్నాయి.

ఆహారం : నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల్లో పౌష్టికాహార లోపంతో రుగ్మతలు కనిపిస్తున్నాయి. ఆరోగ్యంతో ఎదగాల్సిన బాల్యం బక్కచిక్కిపోతోంది. వీరికి పౌష్టికాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు నామమాత్రంగా పనిచేస్తున్నాయి. జిల్లాలో 3,715 కేంద్రాల్లో 2,07,307మంది పిల్లలు ఉంటున్నారు. వీరికి అందాల్సిన సరకులు పశువులకు మేతగా వెళుతున్నాయి. ఈ వైనాన్ని పలుమార్లు 'ఈనాడు' ఎండగట్టినా అధికారుల తీరులో మాత్రం ఎలాంటి మార్పు లేదు. గతేడాది రక్తహీనత ఉన్న పిల్లలు 5,159 మంది కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 3,751 మంది చిన్నారులు రక్తహీనతతో ఉన్నారు. 1-5 ఏళ్ల లోపు పిల్లలు 1.68 లక్షలు మంది ఉండగా 1,265 మంది మరింత రక్తహీనతతో ఉన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం కూడా సక్రమంగా ఫలితాలను ఇవ్వడం లేదు. పిల్లలకు ఇచ్చే నిధులు పెంచమంటే ప్రభుత్వానికి కోపం.. పోనీ పెట్టే ఆహారమైన కొంచెం నాణ్యంగా అందించాలని భోజన పథకం నిర్వాహకులకు చెబితే వారికి నష్టం.. ఇలా తయారైంది ఈ పథకం పరిస్థితి. ప్రభుత్వమిచ్చే నిధులు చాలడంలేదని, నెలల తరబడి బిల్లులు ఇవ్వడం లేదని చెబుతున్నారు.

విద్య దుస్థితి : జిల్లాలో ప్రాథమిక విద్య పరిస్థితి దయనీయంగా మారింది. తల్లిదండ్రులు కూలిపనులకు వెళితే.. చిన్నారులు బడిబాట పట్టేందుకు వీలుగా ఈ పాఠశాలలుండేవి. వీటిలో ఉపాధ్యాయులను నియమించి పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సింది పోయి.. పిల్లలు లేరంటూ ఏకంగా 171 పాఠశాలను రద్దు చేశారు. వీటిలో 108 ప్రాథమికోన్నత, 60 ప్రాథమిక, మూడు ఉన్నత పాఠశాలలు (6, 7, 8 తరగతుల బోధన జరుగుతుండగా.. 9, 10 తరగతులు రద్దయ్యాయి) మరి గ్రామీణ ప్రాంత పిల్లలకు విద్య ఎలా చేరువవుతుందో అధికారులే చెప్పాలి.

వైద్యం : చిన్నారులకు అందే వైద్యం పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఓ వైపు గర్భిణి దశలో మహిళకు మెరుగైన వైద్యం అందక కడుపులోనే మాడిపోతున్నారు. పుట్టాక వైద్యుల పర్యవేక్షణ, సేవలు అందక కూడా బాల్యం మృత్యువాత పడుతోంది. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 8,200 మంది జన్మించగా.. వారిలో 87 మంది తల్లి పొత్తిళ్లలోనే చనిపోయారు. జిల్లాలో అనారోగ్యానికి చిన్నారులు గురైతే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీరికి వైద్యసేవలు అందడం లేదు. జిల్లాలోని14 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 5 చోట్ల మాత్రమే పిల్లల వైద్యులు ఉన్నారు.

దేశాభివృద్ధికి పాటు పడదాం

\- ముత్యాలరాజు, జిల్లా పాలనాధికారి



జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు. ప్రతి ఒక్కరూ ఈ సమైక్య భారతావనిలో వ్యక్తిగత స్వార్థానికి కాకుండా సమాజం కోసం బతికినప్పుడే దేశ స్వాతంత్ర్యానికి జీవితాలను ధారపోసిన మహనీయుల త్యాగానికి సార్థకత చేకూరుతుంది. యువత బాగా శ్రమించాలి. పారిశ్రామికవేత్తలుగా, గొప్ప వ్యాపారవేత్తలుగా రాణించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి. ఒంటరిగా మహిళ అర్ధరాత్రి నిర్భయంగా తిరిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని మహాత్మాగాంధీ చెప్పిన మాటలను నిజం చేయాలి.



బాపూ చెప్పిన మహిళా స్వాతంత్ర్యం ఏదీ

ఆడవారు అర్ధరాత్రి తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యమని పూజ్య బాపూజీ అన్నారు. కానీ జిల్లాలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. రెండేళ్ల చిన్నారి ఇంటి బయట ఆటలాడుకునేందుకు పంపాలంటే తల్లి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నెల్లూరు నగరంలో నెలకిందట స్వయానా పెదనాన్న వరుస అయ్యే ఓ కామాంధుడు రెండేళ్ల చిన్నారి మర్మాంగాలపై సిగరెట్‌తో కాల్చి పైశాచికత్వం చూపాడు. ఇక్కడే మరో ప్రాంతంలోల 14 ఏళ్ల కుమార్తెపై తండ్రి అత్యాచారం చేసి గర్భిణిని చేశాడు. నగరంలోనే మరో ప్రాంతంలో చిన్నారిని ఆడిస్తానని ఎత్తుకొని.. ఇంట్లోకి తీసుకొచ్చి పశువులా మారాడు. ఇవే కాకుండా మహిళలపై అత్యాచారాలు చోటుచేసుకుంటున్నాయి. 2015లో 72, 2016లో 51 అత్యాచారాలు, 2015లో 75, 2016లో 53 కిడ్నాప్‌లు జరిగాయి. నెల్లూరులోని మహిళా పోలీసుస్టేషన్లో ఏటా 1000 కేసులు నమోదవుతుండగా.. వీటిలో 500 కేసులు అదనపు కట్నం వేధింపులవే. ఇక పొదుపు సంఘాల ఏర్పాటులోనూ వెలుగు, మెప్మా అధికారులు వెనుకంజలో ఉన్నారు. పొదుపు రుణాల్లో అధికారుల చేతివాటం చూపుతున్న సంఘటనలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. ఇక పారిశ్రామికంగా చూస్తే.. జిల్లాలో మహిళా పారిశ్రామికవేత్తలను చేతివేళ్లపై లెక్కించవచ్చు. కేవలం 17 మంది ఉన్నారంటే జిల్లా పరిస్థితి ఏంటో లెక్కగట్టవచ్చు.

అన్నదాతది అప్పుల సేద్యమే



రైతుల పరిస్థితి దారుణం: కష్టాలతో కాల్చేడ్చుతున్న రైతన్నకు మహర్దశ పట్టే యోగం కనుచూపు మేరలో కనిపించడం లేదు. వ్యవసాయం చేద్దామన్నా అప్పు పుట్టడం లేదు. ఇల్లు, పొలం తాకట్టు పెట్టి ప్రైవేటు రుణాలు తీసుకుంటున్న దుస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లాలో 4.57 లక్షల మంది రైతులు ఉండగా వారికి 11.82 లక్షల ఎకరాల భూమి ఉంది. వీరికి బ్యాంకుల నుంచి రుణసాయం సక్రమంగా అందడం లేదు. ఉదాహరణకు ఓ ఎకరా రైతుకు వరికి రూ.32 వేలు వరకు రుణం ఇచ్చే అవకాశముంది. కానీ రూ.25 వేలకు మించి పంట రుణం ఇవ్వడం లేదు. ఇదే కాకుండా ఇతర ఖర్చులకు రుణాలు ఇవ్వాల్సి ఉన్నా ఇవన్నీ బ్యాంకులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రైవేటు అప్పులకు తిప్పలు పడుతున్నారు. అక్కడ వడ్డీలు ఎక్కువ కావడంతో ప్రైవేటు సంస్థల నుంచి తీసుకుంటున్న రుణాల సమయాల్లో అదనంగా బీమా, ఇతర ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ఇక కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

ఇక పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లేక పొలాల వద్దనే పంటలు అమ్ముకోవాల్సి వస్తోంది. ఇలా ఏళ్ల తరబడి రైతులు లాభాలు తెలియక అప్పులతోనే కాలం నెట్టుకొస్తున్నారు. ఉన్న భూములు అమ్ముకుని కుటుంబాలను పోషిస్తున్న పరిస్థితులు పెరుగుతున్నాయి. ఇందుకు తాజాగా చేపట్టిన సర్వేలే ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. చిన్న కమతాలు కనుమరుగువుతున్నాయని ఇటీవల ఎన్ఎస్ఎస్‌వో సర్వేలు తేటతెల్లం చేశాయి. అంటే చిన్నకారు రైతులు వారికున్న భూముల్లో కొంత భాగం అమ్మేసి అప్పులు తీర్చి ఉన్నంతలో నెట్టుకొస్తున్న వారి సంఖ్య పెరుగుతుందన్నమాట.



యువోత్తేజం.. ఎంతో దూరం



జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు చూపే దిశగా ఇటీవల ఓ ప్రైవేటు సంస్థ జాబ్ మేళా నిర్వహించింది. ఇందులో 17 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1,789 మంది ఇంటర్వ్యూల్లో పాల్గొనగా.. కేవలం 325 మందికి కొలువులు దక్కాయి.

- జాబ్ మేళా జరిగిన నెలల పరిధిలోనే మరో సంస్థ ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాల కోసం మేళా నిర్వహిస్తే 570 మంది హాజరయ్యారు. కేవలం ఇందులో 50 మంది మాత్రమే ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ఇదీ.. జిల్లాలో నిరుద్యోగ యువత పరిస్థితి. పది, ఇంటర్, బీటెక్, డిగ్రీలు చేత పట్టుకుని ఉద్యోగాల కోసం వేటలో ఉన్నారు. ఎన్ని మేళాల్లో పాల్గొన్న కనీసం ఎంపిక కావడం లేదు. వేల మంది హాజరవుతున్నా.. కేవలం పదుల సంఖ్యలోనే ఉద్యోగాలు సాధిస్తున్నారు. మిగతా వారందరూ అర్హతకు తగ్గ ఉద్యోగాలు దొరక్క చాలిచాలనీ జీతాలతో కాలం వెళ్లదీస్తున్నారు. ధ్రువపత్రాలు వస్తున్నా.. నైపుణ్యాలు మాత్రం అందిపుచ్చుకోవడం లేదు. రూ.వేలల్లో ఫీజులు తీసుకుంటున్నా.. విద్యార్థులకు కనీస అర్హతలు నేర్పించడం లేదు. దీంతో అభ్యర్థులు నిరుద్యోగులుగా మారుతున్నారు. ఆంగ్లంపై పట్టు లేకపోవడం, భావవ్యక్తీకరణ తెలవకపోవడం, తదితర అంశాలపై వెనుకంజలో ఉన్నారు.

- **పరిశ్రమలున్నా ఉపాధి సున్నా :** జిల్లాల్లో ఎనిమిదేళ్లుగా పరిశ్రమలు ఏర్పాటవుతున్నా.. స్థానికులకు ఉపాధి లభించని పరిస్థితి. అటు అధికారులు, పాలకులు చొరవ తీసుకోవడం లేదు. పరిశ్రమలు నెలకొల్పే సమయంలో ఎంవోయూలో స్థానికులకు 20శాతం ఉద్యోగాలు ఇస్తామని అంగీకరించి ఆ తర్వాత మొండిచేయి చూపుతున్నారు.
- **రుణాల సాయం అరకొరే.. :** యువత స్వయం ఉపాధి పొందేందుకు స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, నూతన పారిశ్రామిక విధానం(ఏకగవాక్ష 2015-2020) పథకాల ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకోవచ్చు. కానీ వీటిపై అవగాహన లేక ఆ పథకాల వైపు చూడటం లేదు. గత సంవత్సరం ప్రధానమంత్రి పథకానికి 1100 దరఖాస్తులు రాగా.. 70 మందికి సాయం దక్కింది. అలాగే స్టాండప్ ఇండియాకు 525 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో వివరాలు సక్రమంగా లేక 480 దరఖాస్తులు తిరస్కరణకు గురికాగా.. కేవలం 45 మందికే సాయం దక్కింది. వీరిలో మహిళలు అయిదుగురు ఉండటం గమనార్హం.

తొలి పండుగ.. ఊరంతా నిండుగ

గుర్తుకొస్తున్నాయి..

న్యూస్‌టుడే, సంగం



గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డి



ఆరుగుంట పెంచలరెడ్డి

'సరిగ్గా.. 70 ఏళ్ల కిందట. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రోజు అది. ఆ రోజున సంగంలో ఊరంతా మూడురంగుల జెండాతో తిరిగాం. స్వాతంత్ర్య సమరయోధులు గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డి జెండాను మోస్తున్నారు. ఆయన వెనుకే మేమంతా జేజేలు కొడుతూ తిరిగాం. ఆ సంబరాలన్నీ నేటికీ నా కళ్ల ముందే మెదులాడుతున్నాయి. అప్పుడు నా వయస్సు 16 ఏళ్లు.' అంటూ సంగానికి చెందిన ఆరుగుంట పెంచలరెడ్డి ఆనాటి స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు. వివరాలు ఆయన మాటల్లోనే.. సంగంలో గొట్టి గుండాల బాలకృష్ణారెడ్డి నాయకత్వంలో స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాలు జరిగేవి. అప్పట్లో సంగం పాత ఊరిలో కొద్దిగా, కొత్త ఊరులో ఇంకొద్దిగా ఇళ్లు ఉండేవి. అప్పటి గ్రామ సర్పంచి కంటాబత్తిన రమణారెడ్డి, ఉద్యమ నాయకులు కురుగుంట వెంకురెడ్డి, చల్లా వెంకురెడ్డిలు బాలకృష్ణారెడ్డితో కలిసి ఉద్యమించేవారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు గవర్నర్ స్థాయి బ్రిటీషు అధికారి ఒకరు సంగానికి వచ్చారు. అప్పుడు బాలకృష్ణారెడ్డి మూడు రంగుల జెండాను చేతపట్టుకుని తమకు స్వాతంత్ర్యం కావాలంటూ నినాదాలు చేస్తూ ఆయన వద్దకు వెళ్లారు. గవర్నర్ ఆందోళనకు గురయ్యారు. బాలకృష్ణారెడ్డిని పోలీసులతో అరెస్టు చేయించారు. ఆ తర్వాత ఆయన్ను జామీనుపై విడుదలయ్యారు. ఇలా స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఈ ప్రాంతంలో ఎక్కువగా నిరసనలు, ఆందోళనలు జరిగేవి. 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం రావడంతో 15వ తేదీ ఉదయాన్నే బాలకృష్ణారెడ్డి మూడు రంగుల జెండాను చేతపట్టుకొని ఊరేగింపుగా బయలుదేరారు. అప్పుడు ఊరంతా ఆయన వెంట నడిచింది. భారతమాతకు జై, గాంధీతాతకు జై అంటూ నినాదాలు చేసుకుంటూ తిరిగారు.

విద్యుత్తు ఉద్యోగుల మహాసభలను జయప్రదం చేయండి

ఫత్తేఖాన్‌పేట, న్యూస్‌టుడే: అఖిల భారత విద్యుత్తు ఉద్యోగుల 8వ మహాసభలు ఈనెల 18, 19, 20 తేదీల్లో హైదరాబాదు సుందరయ్య కళానిలయంలో జరుగుతాయని యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు తెలిపారు. సోమవారం మహాసభల గోడప్రతులను నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే మహాసభల్లో 29 రాష్ట్రాల నుంచి 750 మంది ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యుత్తు సంస్థలు ప్రైవేటీకరించకుండా, ప్రజలపై భారాలు పడకుండా, కార్మికులకు ఉద్యోగ భద్రత తదితర విషయాలను ఈ మహాసభల్లో చర్చకు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సుధాకర్‌రావు, ఎస్‌కే జాకీర్‌హుస్సేన్, పి. పెంచలప్రసాద్, పి.రామయ్య, పి. కృష్ణ, హజరత్‌వలి తదితరులు పాల్గొన్నారు.

బకింగ్‌హామ్ కాలువ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఏకాంబరం

తడ, న్యూస్‌టుడే: బకింగ్‌హామ్ కాలువ పర్యావరణ, పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా వాటంబేడు సర్పంచి బొమ్మన ఏకాంబరం ఎంపికయ్యారు. తడ పున్నమి అతిథిగృహంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వల్లీప్రసాద్ ఈ మేరకు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ బకింగ్‌హామ్ కాలువ పలుచోట్ల అన్యాక్రాంతానికి గురైందన్నారు. అధికారులు సత్వరం సర్వేలు జరిపి ఆక్రమణదారులకు నోటీసులు జారీచేయాలన్నారు. ఏకాంబరం మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో ఆ కమిటీ రాష్ట్ర కార్యదర్శి దాసరి సుందరం, జిల్లా కోశాధికారి ఎన్.వెంకయ్య, ఉపాధ్యక్షులు గోపవరం రాఘవరెడ్డి, జైపాల్, జడ్పీటీసీ సభ్యుడు బొమ్మన శ్రీధర్, పలువురు సభ్యులు, పులికాట్ మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

నేడు నెల్లూరు-చెన్నై మెమో రైళ్ల రద్దు

బృందావనం నెల్లూరు (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నాయుడుపేట, ఓడూరుల మధ్య ట్రాక్ మరమ్మతుల కారణంగా నెల్లూరు-చెన్నై-నెల్లూరు (66030/66029) రైళ్లను మంగళవారం రద్దు చేస్తున్నట్లు నెల్లూరు సీసీఐ సతీష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ విషయం ప్రయాణికులు గమనించాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్:** 09-00: **స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు** (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ **అభి'రుచి':** సింగర్ **దినకర్** అతిథిగా ఘుమఘుమలు **'కొబ్బరి క్యారెట్ పలావు'**, మీచేతివంట **'చాక్లెట్ కాఫీ'**, **'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్'**, జస్ట్ ఏ మినిట్ **'బేబీకార్న్ శాండ్‌విచ్'** తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: **స్పెషల్ స్టార్ మహిళ:** (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జబర్దస్త్** (రిపీట్), 05-30: **జబర్దస్త్ జల్సా టైం** (రిపీట్), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **వీర – చిన్నారుల టాలెంట్ షో...**, 10-30: **'ఫన్' డే** (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, **ఉ.8.00, రా.9:00:** బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాస్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), **ఉ.10.00: ఆహారవీధిలో** – ఫ్రోజెన్ డెసర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – తిరంగా ప్యూరీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - బాదుషా, సింగర్ సాహితి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - సపోటా లడ్డు, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ట్రై కలర్ పనీర్ టిక్కా, **మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్)** – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, **మ.1.45: ట్రెండీ ట్రీట్స్** – ట్రై కలర్ బిస్కెట్స్, **మ.2.15: డిజైనర్ డిష్** – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, **మ.2.30: చోటా చెఫ్** – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహులా, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా..., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

maa: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి **వీర ప్రేమగాథ,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **లయన్,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, సాయంత్రం: 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూయెల్డ్.

బొప్పాయి సాగులో మెలకువలు



తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.

మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాలసేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదులైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి.అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.

★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.


★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హాలహర్వి

సింహపురి నుంచి ఢిల్లీ వరకు ఖ్యాతిచాటారు..!

స్వాతంత్ర్య సమరంలో ఎదురే లేదనిపించారు



నెల్లూరులో జరిగిన క్విట్ఇండియా ఉద్యమ ఘట్టం



స్వాతంత్ర్య ఉద్యమంలో జాతీయ నేతలు

న్యూస్‌టుడే, నాయుడుపేట, జెడ్పీ(నెల్లూరు)

సాంతంత్ర్య సమరంలో జిల్లా ప్రజలు, నాయకులు కీలకపాత్రనే పోషించారు. వందేమాతరం, ఉప్పు సత్యాగ్రహం, స్వదేశీ ఉద్యమం లాంటి అనేక ఉద్యమాలు చేపట్టి దేశభక్తి చాటుకున్నారు. ఆంగ్లేయులకు దేశం నుంచి తరిమివేసేందుకు జరిగిన ఉద్యమాల్లో జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో జరిగిన ఉద్యమ ఘట్టాలపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

1904లో చెన్నై అడయారులో జరిగిన మహాసభలో జిల్లాకు చెందిన ఓరుగంటి వెంకటసుబ్బయ్య స్వదేశీ వస్తువులనే వాడాలని ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం మేరకు కావలిలో మొదటిసారిగా స్వదేశీ వస్తువుల విక్రయశాలను ఏర్పాటు చేశారు. నెల్లూరు వెంకట్రామానాయుడు, పొణకా కనకమ్మ పోట్లపూడిలో చేతి మగ్గాలను ఏర్పాటు చేసి దేశీయ దుస్తులు తయారు చేసే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

● ఆంగ్లేయుల ఆగడాలను హింసా మార్గం ద్వారా ఎదుర్కొనేందుకు నెల్లూరుకు చెందిన వెన్నెలకంటి రాఘవయ్య పాండిచ్చేరికి వెళ్లి అరవింద్ ఘోష్ అనే ఉద్యమ సంస్థను సంప్రదించి తన మిత్రుల సాయంతో పల్లెపాడులో బాంబుల తయారీకి ప్రయత్నాలు చేస్తుండగా బ్రిటీష్ సైన్యం వీరిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.

● 1916లో తిలక్ స్థాపించిన హోంరూల్ ఉద్యమానికి అనుబంధంగా కావలిలో శాఖ ఏర్పాటైంది. దీనికి అక్కడి నాయకులు వీజే ప్రసాద్‌రావు, కేవీ రాఘవాచారి కీలకపాత్ర పోషించారు. పోట్లపూడిలో పొణకా కనకమ్మ, పొణకా పట్టాభిరామిరెడ్డి, సుజన రంజని నవ సమాజాన్ని స్థాపించి స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోశారు.

● 1919లో జరిగిన రౌలత్ చట్టం, పంజాబ్‌లో జలియన్ వాలాబాగ్ దురంతాలకు వ్యతిరేకంగా జిల్లాకు చెందిన రాళ్లపల్లి రామసుబ్బయ్య ఉద్యమించారు. ఓరుగంటి వెంకటసుబ్బయ్య, ఆమంచర్ల కృష్ణరావు విస్సా రాజగోపాలరావు అప్పట్లో ప్రముఖ న్యాయవాదులుగా ఉన్న వీరు తమ వృత్తిని వదిలి ఉద్యమబాట పట్టారు. అప్పటికే బ్రిటీష్ కొలువుల్లో ఉన్న గాడేపల్లి పద్మనాభయ్య, అమర్ల రామరావు ఉద్యోగాలకు రాజీనామా చేసి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. 1921లో నెల్లూరు వి.ఆర్. హైస్కుల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న బెజవాడ గోపాల్‌రెడ్డి తెల్లదొరల ఆధీనంలో ఉన్న ఈ పాఠశాలను వదిలి మచిలీపట్నంలో జాతీయ విద్యాలయంలో చేరారు. అప్పట్లో శాసనసభ్యులుగా ఉన్న వి.రాజగోపాలాచారి, అల్లాడి సుబ్బరామిరెడ్డి తమ పదవులకు రాజీనామా చేశారు.

● మహాత్మాగాంధీ చేపట్టిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని అప్పట్లో ఉద్యమకారులు నిర్మాణాత్మకంగా క్రమశిక్షణతో అమలు చేశారు. రాళ్లపల్లి రామసుబ్బయ్య, కొమడూరు పార్థసారధి అయ్యర్ విదేశీ వస్త్రాలను పోగుచేసి తగులపెట్టి నిరసన తెలిపారు. నెల్లూరు ప్రాంతానికి చెందిన ఓరుగంటి మహాలక్ష్మమ్మ ముత్తుకూరు కామమ్మ, తిక్కవరకు సుదర్శనమ్మ, ఓరగంటి వెంకటసుబ్బయ్య ఖద్దరు చీరలు దోవతులను వీధివీధికి తిరిగి విక్రయించి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించారు.

1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో జిల్లా ప్రజలు స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారు. కావలి బోర్డుస్కూల్, నాయుడుపేటలో ర.భ.శాఖ అతిథి భవనానికి వెనుక భాగంలో ఉన్న బ్రిటీష్ ట్రావెల్ బంగ్లాకు ఉద్యమకారులు నిప్పటించారు. నెల్లూరు, మైపాడు ప్రాంతాల్లో టెలిఫోన్ తీగలను తొలగించారు. కొన్ని ప్రాంతాల్లో బ్రిటీష్ సైనిక పోలీసుస్టేషన్లపై ఉద్యమకారులు దాడి చేశారు. కొన్నిచోట్ల రైలు పట్టాలను తొలగించారు. బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టేందుకు క్విట్ ఇండియా ఉద్యమంలో జిల్లాకు చెందిన విద్యార్థులు, రైతులు, కూలీలు పాల్గొని జాతీయ నేతల ప్రశంసలు పొందడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమంలో సింహపురి నేతలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. 21వ శతాబ్దంలో మన జిల్లాకు చెందిన ముప్పవరపు వెంకయ్యనాయుడు భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో జాతీయ స్థాయిలో మరోసారి సింహపురి కీర్తి ఢిల్లీకి చేరింది.

● 1921లో పల్లెపాడులో గాంధీజీ సత్యాగ్రహం ఆశ్రయాన్ని స్థాపించిన తర్వాత అంటరానితనం నిర్మూలన, ఖద్దరు వ్యాప్తి ఉద్యమాలు జిల్లాలో ఊపందుకున్నాయి. 1923లో పొణకా కనకమ్మ నెల్లూరు నగరంలో మొదటిసారిగా స్త్రీ విద్య కోసం కస్తూరిదేవి విద్యాలయాన్ని ప్రారంభించి మహిళలకు విద్య అవకాశాలను చేరువ చేశారు. ఆదిశగా వారిని ప్రోత్సహించారు. వారు అధిక సంఖ్యలో మహిళలు ఉద్యమంలో పాల్గొనే విధంగా చైతన్యం తెచ్చారు.

● 1929లో గాంధీజీ జిల్లాలో అనేక ప్రాంతాల్లో పర్యటించారు. ప్రభావితులైన మహిళలు ఖద్దరు నిధికి తమ ఆభరణాలను అందివ్వడమే కాకుండా ఆయన చేపట్టిన సత్యాగ్రహ ఉద్యమానికి జిల్లా ప్రజానికం అగ్రభాగన నిలిచింది. నాయుడుపేట పట్టణంలో ప్రస్తుతమున్న గాంధీ మందిరం వద్ద సభ ఏర్పాటు చేయడంతో స్థానికుడైన మిరియాల గోవిందయ్య ఆధ్వర్యంలో స్థానికుల నుంచి నగదు పోగు చేసి గాంధీజీకి అందజేశారు.

● 1930లో గాంధీజీ ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో ఓరుగంటి వెంకటసుబ్బయ్య నాయకత్వంలో బెజవాడ గోపాల్‌రెడ్డి, వేమూరు లక్ష్మయ్య పొణకా కనకమ్మ పాల్గొన్నారు. మైపాడు, తుమ్మలపెంట, సూళ్లూరుపేట వంటి సముద్రతీరాల్లో ఉప్పు తయారు చేసేందుకు పూనుకున్నారు. సత్యాగ్రహంలో పాల్గొన్న అనేక మంది ఉద్యమకారులను బ్రిటీష్ ప్రభుత్వం జైలు పాల్జేసింది. గాంధీని అరెస్టు చేయడంతో అప్పట్లో బ్రిటీష్ కొలువులో పనిచేస్తున్న గ్రామాధికారులు స్వచ్ఛందగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. 1933లో రెండోసారి గాంధీజీ జిల్లాలో పర్యటించారు.



నాయుడుపేటలో గాంధీ సభకు గుర్తింపుగా నిర్మించిన మందిరం

● జిల్లాకు చెందిన పుచ్చలపల్లి సుందరయ్య విద్యార్థి దశలోనే సైమన్ కమిషన్ రాకను వ్యతిరేస్తూ నిరసన ఉద్యమం చేపట్టారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో జరిగిన ఉప్పు సత్యగ్రహం ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. అప్పట్లో సుందరయ్యతో కలిసి ఉద్యమంలో పాల్గొన్న జగన్నాధం, బసవారెడ్డి, జి.సి.కొండయ్య, అమచర్ల గోపాలరావు, శంకరయ్య లాంటి ఉద్యమకారులను బ్రిటీష్ ప్రభుత్వం అరెస్టు చేసి జైలుకు పంపింది.

● గాంధీ, వైశ్రాయ్ సంప్రదింపులు విఫలమైన తర్వాత 1940లో జరిగిన వ్యక్తిగత శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభించారు. ఈ సత్యగ్రహంలో వెన్నెలకంటి రాఘవయ్య, బెజవాడ గోపాల్‌రెడ్డి, కేఎల్ నారాయణ రావు, కమతం షణ్ముగం ఉద్యమకారులను ఆంగ్లేయులు అరెస్టు చేశారు.

సూక్ష్మనమూనాలతో స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రకారులు, సూక్ష్మనమూనాల కళాకారులు తమ ప్రతిభతో కళాకండాలను రూపొందించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. నెల్లూరుకు చెందిన సూక్ష్మ చిత్రకారుడు, టెక్కేమిట్టలని అమీర్ ఆర్టు అకాడమీ వ్యవస్థాపకుడు షేక్ అమీర్‌జాన్ కోడిఈకపై జాతీయజెండా, పలువురు జాతీయ నాయకుల చిత్రాలను చిత్రించారు.



కోడిఈకపై అమీర్‌జాన్ చిత్రించిన జాతీయ జెండా దేశనాయకుల చిత్రాలు

★ మాగుంట లేఅవుట్‌కు చెందిన ప్రముఖ చిత్రకారిణి అరుణకుమారి 'జై జవాన్ జై కిసాన్' అనే నినాదం స్ఫూర్తితో దేశానికి వెన్నెముకగా నిలిచే రైతు, సైనికుల త్యాగాలను తెలియజేస్తూ తైలవర్ణ చిత్రాన్ని చిత్రించి ప్రతిభను ప్రదర్శించారు. రైతులు, సైనికుల త్యాగాలకు ఘనంగా స్మరించుకుంటూ స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకోవాలనే ఆకాంక్షతో చిత్రాన్ని చిత్రించానన్నారు.



'జై జవాన్.. జై కిసాన్' స్ఫూర్తితో రూపొందించిన చిత్రం



తలపై దేశాభిమానం

పడుగుపాడు(కోవూరుగ్రామీణం) : స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరిచుకొని కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన కాకుమూడి మణి అనే యువకుడు తన తలపై భారతదేశ చిత్రపటం వచ్చేలా జుట్టు కత్తిరించుకుని దేశాభిమానాన్ని చాటాడు. ఇతని తలకట్టు అందరినీ ఆకట్టుకుంటోంది.

స్వాతంత్ర్యం స్ఫూర్తిగా హరిత ఉద్యమం

వెయ్యిమొక్కలు నాటేందుకు నిర్ణయం

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్య ఉద్యమం మనందరికి స్ఫూర్తి.. సమాజానికి మనవంతుగా ఏమైనా చేయాలన్న తపన అందరిలోనూ ఉండాలి.. కాలుష్య భూతం నుంచి రేపటి తరాన్ని కాపాడటానికి మొక్కల పెంపకమేశరణ్యమని యోగాచార్యులు, వ్యవసాయాధికారి అయిన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న మన స్వాతంత్ర్యానికి గుర్తుగా వేయిమొక్కలు నాటాలని నిర్ణయించామన్నారు. సామాజిక అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. నగరంలోని రమేష్‌రెడ్డినగర్ నుంచి 1000 మొక్కలను ప్రత్యేక వాహనాలలో పలు ప్రాంతాలకు పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మొక్కలు నాటే కార్యక్రమం పక్కాగా జరిగేలా అయిదుగురు సమాజ సేవకులను, కొన్ని సంస్థల సహకారం తీసుకుంటున్నామన్నారు. అల్లూరులోని బ్రహ్మకుమారి సంస్థ సభ్యుల ద్వారా 200 మొక్కలు , అంబేడ్కర్ యువజన సంఘ సభ్యుల ద్వారా 200 మొక్కలు, ఇందుకూరుపేటలోని లలితా అమ్మవారి ఆశ్రమ పీఠాధిపతి మహేష్‌స్వామి ఆధ్వర్యంలో 200 మొక్కలు , గుడిపల్లిపాడులోని బాబాసాహెబ్ యునైటెడ్ ఆర్గనైజేషన్ సభ్యుల ద్వారా 200 మొక్కలు, సిద్దవరం గ్రామం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 200 మొక్కలు ఆయా గ్రామలు, ప్రధాన రోడ్ల వద్ద మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువత, సమాజ సేవకులు, ఆయా గ్రామస్థులు సాయం అందించాలని ఆయన కోరారు. ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేసి సంరక్షణ బాధ్య తను కూడా ప్రణవ గ్రీన్ కార్ప్స్ తరపున చేపడతామన్నారు. ఉదయం 10 గంటల నుంచి ఆయా గ్రామాలలో ప్రారంభమయ్యే మొక్కలు నాటే కార్యక్రమాలకు శ్రీరామ్‌సాయి, కార్తీక్, సాగర్, నవీన్, శ్రీరామ్, వంశీ, విక్రమ్, శశికుమార్, మహేష్ యోగి తదితరులు పర్యవేక్షిస్తారని వివరించారు.



మొక్కలను వివిధ గ్రామాలకు పంపుతున్న యోగాచార్యులు చంద్రశేఖర్

ప్రతిభ

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్‌సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును

కరెంట్ అఫైర్స్

నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్యా నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్ల అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ - క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్

విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

ప్రతిభ

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట




బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం
ఆగస్టు సంచికలో
bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది:1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn వచ్చే సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలిపి రాసినప్పుడు! ఏమిటిది: Get up and go

శ్రమదానంతో చక్కదిద్దారు

కొండబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి చెందిన బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట దేవస్థానం దిగువప్రాంతంలో అసౌకర్యంగా ఉన్న ప్రాంతాలను యువకులు శ్రమదానంతో చక్కదిద్దారు. సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ నెల 11న 'ఈనాడు'లో 'ప్రసన్నుడి చెంత ప్రాణాపాయం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన యువకులు ఏకమయ్యారు. ఆలయ పరిసరాల్లో అధ్వానంగా ఉన్న ప్రాంతాలను చక్కదిద్దేందుకు నడుం బిగించారు. వేపచెట్ల కింద పెద్దఎత్తున వర్షపునీరు చేరి అసౌకర్యంగా ఉన్న ప్రాంతంలో సొంత ట్రాక్టర్లు ఉన్న కొండబిట్రగుంట యువకులు ఆనం శీనయ్య, యన్నాబత్తిన శ్రీనివాసులు, పొడమేకల మన్మధరావు, ఉప్పుటూరి సురేష్ తదితర యువకులు 55 ట్రాక్టర్లు గ్రావెల్ సమీకరించి అసౌకర్యంగా ఉన్న ప్రాంతాలను మెరక చేశారు. అక్కడ ప్రమాదాలకు అవకాశం లేకుండా చేశారు. భక్తులకు ఎదురైన అసౌకర్యాన్ని యువకులు శ్రమదానం, సొంత ట్రాక్టర్లు ఉపయోగించడంపై గ్రామ పెద్దలు, దేవాదాయ శాఖ అధికారులు అభినందనలు తెలుపుతున్నారు.



చెట్టు కింద గ్రావెల్‌తో మెరక చేసిన వైనం

శ్రమలో నేనుసైతం

కూలీలు దొరికే పరిస్థితి లేని రోజులివి. వేరుశనగ కాయలు అమ్ముకోలేక, మబ్బుల ప్రభావంతో ఆరబెట్టుకోలేక నరకయాతన పడుతున్నారు. చైతన్యనగరంలో ఓ కుటుంబం ఆవిరెక్కిన వేరుశనగ కాయలు ఆరబెడుతున్న సమయంలో ఆ కుటుంబానికి చెందిన నాలుగేళ్ల బుడతడు ఖాళీగా ఉన్న దంతె తీసుకొని ఉడతాభక్తిగా పనిచేయడం మొదలు పెట్టారు. పెద్దోళ్లకు తోడుగా శ్రమలో నేనుసైతం అంటూ అతి చిన్నోడైన పెద్ద ఆలోచనతో పనిచేపట్టడం చూసినవారు అవాక్కయ్యారు. బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీ చైతన్యనగరంలో వేరుశనగ కల్లాల్లో బుడతడు పనితీరును గమనించి 'న్యూస్‌టుడే' సోమవారం తన కెమెరాలో బంధించింది.

– న్యూస్‌టుడే, చైతన్యనగరం (బిట్రగుంట),




ఆర్టీసీ ప్రాంగణం.. కష్టాలకు నిలయం

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. జిల్లాలోని నలుమూలల నుంచి విజయవాడ, నెల్లూరు వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు బస్టాండు నుంచే వెళుతుంటాయి. కడపకు వెళ్లాలన్నా కావలి వైపే వచ్చి ఉదయగిరి మార్గంలో వెళ్లాలి. దీంతో నిత్యం ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుంది. వేల సంఖ్యలో వచ్చే ప్రయాణికులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి పడరానిపాట్లు పడుతున్నారు. వీరు మల, మూత్ర విసర్జనకు పడరాని పాట్లు పడుతున్నారు. మహిళలు పడే అగచాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. వేలాది మంది ప్రయాణికులు వస్తుంటే కేవలం ఒక్క మరుగుదొడ్డి మాత్రమే ఇక్కడ ఏర్పాటుచేశారు. దీంతో ఒకరు వెళితే మరొకరు బయట ఉండే పరిస్థితి నెలకొంటుంది. మరోవైపు బస్టాండులో ధరలు చూసి కొనుగోలు చేసేందుకు హడలిపోతున్నారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు ఉన్న కుర్చీలు విరిగిపోయాయి. ఇదీ కావలి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పరిస్థితి.



ఆర్టీసీ బస్టాండు

కాలకృత్యాలకు ప్రయాణికుల అగచాట్లు
ఒకే మరుగుదొడ్డితో కాలం వెళ్లదీత




ఈ ఒక్క మరుగుదొడ్డే ఆధారం

— కావలి, న్యూస్‌టుడే —

కావలి ఆర్టీసీ డిపో నుంచి నిత్యం 100 బస్సులు విజయవాడ, చెన్నై, బెంగుళూరు, తిరుపతి, కడప వంటి దూరప్రాంతాలకు వెళుతుంటాయి. మరెన్నో బస్సులు కావలి చుట్టుపక్కల ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. జిల్లాలోని 10 డిపోల నుంచి విజయవాడ వైపు వెళ్లే బస్సులన్నీ కావలి బస్టాండుకు రావాల్సిందే. ఎంతో ప్రాధాన్యం ఉన్న బస్టాండులో మరుగుదొడ్ల సమస్య ప్రయాణికులను వేధిస్తోంది. ఇక్కడ మహిళలు, పురుషులకు విడివిడిగా ఒక్కో మరుగుదొడ్డి మాత్రమే ఉంది. దీంతో మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారు. గతంలో ఆరుబయట మూత్ర విసర్జన చేసేందుకు ఏర్పాటుచేసిన మరుగుదొడ్ల నిర్వహణ లోపంతో కాలం చెల్లడంతో తొలగించారు. వీటి స్థానంలో మొక్కలు నాటి కంచె వేయడంతో వీటిముందే పురుషులంతా మూత్రవిసర్జన చేస్తున్నారు. అధిక సంఖ్యలో ప్రయాణికులు మూత్రవిసర్జన చేయడంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో అటుగా వెళ్లేవారు ముక్కులు మూసుకోవాల్సిందే.

అధిక ధరలతో జేబులు ఖాళీ

ఆర్టీసీ బస్టాండులో తాగునీటి సదుపాయం లేదు. దాతల సహాయంతో నీటి కుళాయిలు ఏర్పాటుచేసినా సరఫరా చేస్తున్న నీరు కలుషితంగా వస్తుందని ఎవరూ వీటిని ఉపయోగించడంలేదు. దీంతో తాగునీటి బాటిళ్లు రెట్టింపు ధరలకు అమ్ముతున్నారు. అలాగే తినుబండారాలు శీతల పానీయాలు, అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధికారులు ధరల అదుపు చేయలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి.



ప్రయాణికులు కూర్చునే కుర్చీలు తీరిలా

అధ్వానంగా తెలుగు వెలుగు బస్సులు

తెలుగు వెలుగు బస్సులు అపరిశుభ్రంగా ఉంటున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. కొన్ని బస్సులకు కిటికీల అద్దాలు లేకపోవడం, కిటికీలు ఉన్నా బిగుసుకుని పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని పల్లె బస్సులపై లగేజి వేసుకుందామనుకున్నా పైన క్యారేజి లేకపోవడం, నిచ్చెన లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలున్నా అందులో మందులు తదితర ఏమీ ఉండడం లేదు. బస్టాండులో ప్రయాణికులు కూర్చునేందుకు ఏర్పాటుచేసిన కుర్చీలు ఎప్పుడు విరిగిపోతాయో తెలియని విధంగా ఉన్నాయి. వీటిని బిగించడంలో నాణ్యత లోపంతోనే ఈ పరిస్థితి ఎదురవుతోంది.

సివిల్ ఇంజినీర్ల పరిశీలనలో ఉంది

– వై.సుష్మ

ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్ల సమస్య ఉంది. మరో మరుగుదొడ్డి నిర్మాణాన్ని ఆర్టీసీ సివిల్ ఇంజినీర్లు పరిశీలిస్తున్నారు. నూతన నిర్మాణానికి వారు తీసుకునే చర్యలు ఏమిటో తెలుసుకోవాల్సింది. ఈ సమస్యను ఉన్నతాధికారులకు చాలా సమయాల్లో తెలియజేశాం.

ఆక్వా రైతులకు అనుమతి పత్రాలు

కావలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రొయ్యల సాగుకు జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు అనుమతి పత్రాలు ఇవ్వడం అభినందనీయమని ఎంపీపీ పర్రి మహేశ్వరి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో తెదేపా మండల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండేపి కాలువ భూసేకరణ కార్యక్రమం చివరి దశకు వచ్చిందన్నారు. మండల తెదేపా అధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి మండలంలో జరిగే ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని మండల నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు, జడ్పీటీసీ సభ్యురాలు పెంచలమ్మ, జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగనగారి శ్రీనివాసులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పర్రి మహేశ్వరి

ప్రజలతో మమేకమై పనిచేద్దాం

ముంగమూరు(బిట్రగుంట) : బోగోలు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం ముంగమూరులో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పనిచేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ స్థాయి, మండల, జిల్లా శ్రేణులతో సమాలోచనలు చేశారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించారు. సమావేశంలో మండల, జిల్లా నేతలు పి.రవీంద్రబాబు, రఘురామయ్యనాయుడు, పి.శ్రీనివాసులు, మన్నన్ బాషా, తిరుపతిరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, ఉదయ్‌కుమార్, జి.శ్రీనివాసులు, కె.కిష్టయ్య, సమీవుల్లా, డి.భాస్కర్, ఎస్ఎస్.యాదవ్, మండల తెలుగు విద్యార్థి సంఘం అధ్యక్షులు పి.హరిబాబు, ముంగమూరు గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్టేళ్ల వెంకటకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎం.నాగేశ్వరరావు

తెలుగుదేశం మండల సమావేశం

అల్లూరు : మండల తెలుగుదేశం పార్టీ సమావేశం తెలుగుదేశం కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షులు బిట్రగుంట ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇందులో ప్రధాన తాగునీటి గురించి చర్చించి తీర్మానాలు చేశారు. ఇందులో గోగులపల్లి, బూడివాడి గుంటలో తాగునీటి సమస్య పరిష్కారం గురించి చర్చించారు. శిథిలమైన విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్తవి వేసేందుకు చర్యలు తీసుకోవాలని చర్చించారు. పింఛన్లు మంజూరు గురించి చర్చించారు. కార్యక్రమంలో మండల నాయకులు సూరిశెట్టి వెంకటసుబ్బయ్య, షేక్ సయ్యద్, బండి శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులు బహిష్కరించాలని ప్రదర్శన

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ట్రంకురోడ్డులో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో సోమవారం చైనా వస్తువుల బహిష్కరణకు పిలుపునిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఐదులాంతర్ల కూడలి నుంచి ప్రదర్శన ప్రారంభమైంది. చైనా చేస్తున్న కుట్రలను తెలియచేశారు. చైనా దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చైనా వస్తువుల బహిష్కరణ ఉద్యమం దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్నారు. ఆదేశంలో తయారైన నాసిరకం , నకిలీ వస్తువులు భారతదేశంలోకి తీసుకొచ్చి మార్కెట్‌ను దెబ్బతీసేలా చూస్తుందన్నారు. భారతదేశం భూమిని ఆక్రమించేందుకు కుట్ర పన్నుతుందన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు భరత్‌కుమార్, స్వదేశీ జాగరణ్ మంచ్ నాయకులు వేణు, మురళి, వీరనారాయణ, శివ, చంద్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

షాదీమంజిల్‌లో అంబేడ్కర్ నాటిక

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని షాదీమంజిల్‌లో హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ అకాడమీ వారు అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటికను సోమవారం రాత్రి ప్రదర్శించారు. అంబేడ్కర్ జయంతి రోజు నుంచి ఇప్పటి వరకు 120 ప్రాంతాల్లో ఆయన జీవిత చరిత్రను తెలియజేస్తూ నాటికను ప్రదర్శించారు. కావలిలో జనప్రకాషిణి రవీంద్రకుమార్, పి.వి.రాజు, పుల్లయ్య, జేపీ ఆధ్వర్యంలో ప్రదర్శించారు.

పోలీసుల అదుపులో బెట్టింగ్ రాయుడు

కావలి గ్రామీణం,న్యూస్‌టుడే : పట్టణంలోని వైకుంఠపురంలో క్రికెట్ బెట్టింగ్ రాయుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో వైకుంఠపురంలోని బెట్టింగ్‌లో పాల్గొనే వారిలో కలవరం మొదలైంది. పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఆర్ఎంపీ వైద్యుడని తెలిసింది. ఇప్పటికే కావలికి చెందిన ప్రధాన బుకీలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

ఆహ్లాదకరం..వైకుంఠ మహాప్రస్థానం!

- ఉపాధి నిధులతో కొత్త హంగులు
- జిల్లాలో 516 శ్మశానవాటికల అభివృద్ధి



పొదలకూరు మండలంలోని శ్మశాన వాటిక

నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని శ్మశాన వాటికలు కర్మక్రతువులు చేసుకొనే వారికి పెద్ద పరీక్ష పెట్టేవిగా ఉండేవి. ముళ్ల పొదలతో నిండిపోయి దహన సంస్కారాలకు లోనికి ప్రవేశించేందుకు సైతం సరైన మార్గం ఉండేదికాదు. ఇబ్బందులు పడుతూ తమవారి అంతిమ యాత్రను అవస్థలు పడుతూ దహన సంస్కారాలు చేసేవారు. ఒక పక్క అయిన వారిని కోల్పోయామనే బాధ, మరో వైపు ఇలాంటి ప్రదేశాల్లో తమ వారిని దహన సంస్కారాలు చేస్తున్నామనే ఆవేదనతో విలవిల లాడిపోయేవారు. కలెక్టరేట్‌లో ప్రజా విజ్ఞప్తుల దినానికి వచ్చే అర్జీలలో ఎక్కువగా శ్మశానాల్లో దారి లేదని, నీరు లేదని, ఆక్రమణలకు గురవుతున్నాయని వినతులు వచ్చేవి. దీంతో అధికారులు ఈ దిశగా చర్యలు చేపట్టారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. దీంతో ప్రస్తుతం వాటి పరిస్థితి మారింది. అన్ని రకాల వసతులతో ఆహ్లాదంగా తీర్చిదిద్దుతున్నారు. ఆక్రమణలకు గురికాకుండా ప్రహ నిర్మాణం, అర్చీ ఏర్పాటు చేయడం, చుట్టు పచ్చదనం కనిపించేలా ఫ్లాట్‌ఫామ్ కట్టి మొక్కలు నాటుతున్నారు. అలాగే నీటి సౌకర్యం, షెల్టర్లు, దహనానికి సంబంధించిన ఫ్లాట్‌ఫామ్‌లు, స్నానాలు దుస్తులు మార్చుకునేందుకు గదులు వంటివి ఏర్పాటు చేస్తున్నారు. హిందూ ముస్లిం, క్రిస్టియన్ వర్గాలకు చెందిన శ్మశాన వాటికలను ఉపాధి నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేసే కార్యక్రమం శరవేగంగా సాగుతోంది. దీంతో గ్రామాల్లో సహజంగా శ్మశానం పక్క నుంచి వెళ్లాలంటే భయపడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయి ఆ చుట్టుపక్కల రైతులు, రైతు కూలీలు కొంతసేపు వాటికల్లో సేదదీరే వాతావరణం కల్పిస్తున్నారు.

రూ. 3480.47 లక్షలతో..

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో అన్ని మతాలకు సంబంధించిన 516 శ్మశాన వాటికలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు గుర్తించారు. ఇందుకు గాను రూ. 3480. 47లక్షలను వెచ్చించనున్నారు. గతంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖతో ఉపాధి కింద ఈపనులు చేసేవారు. ప్రస్తుతం పూర్తిగా ఉపాధి నిధుల ద్వారా ఎం. పి. డి. ఒ. ల పర్యవేక్షణలో వీటి నిర్మాణం చేపడుతున్నారు. ప్రస్తుతం 393 శ్మశాన వాటికల పనులు జరుగుతున్నాయి. 88 వాటికలు పూర్తి చేశారు. ఒక్కో వాటికకు రూ. 10లక్షలతో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో రూ. 7లక్షలు ఉపాధి నిధులు కాగా, రూ. 3లక్షలు దాతలు, గ్రామ పెద్దలు, ఎన్. ఆర్. ఐ. ల సహకారంతో వీటిని నిర్మించనున్నారు. దాతలు తమ వారి పేర్లను వాటికలపై ఏర్పాటు చేయమంటే, వారి పేరు మీదుగా వాటికలను నిర్మిస్తున్నారు.



మర్రిపాడులోని శ్మశాన వాటిక

ముందుకొస్తున్న దాతలు..

గ్రామాలలో ఉపాధి పనులతో శ్మశానాలకు మహర్దశ పట్టనుంది. ఆయా గ్రామాల నుంచి విదేశాలకు వెళ్లిన వారు, ధనికులు పలువురు దాతల సహాయంతో మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ తానా మహాసభలకు వెళ్లి శ్మశానాల అభివృద్ధికి చేయూత ఇవ్వాల్సిందిగా ప్రవాస భారతీయులను కోరారు. దీంతో ఎక్కువ మంది ప్రవాసీయులు ఆసక్తి కనబరిచారు. స్థితిమంతులు, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు తమ సొంత గ్రామాల్లో శ్మశానాల అభివృద్ధికి సహకరించాలని ఉపాధి హామీ అధికారులు కోరుతున్నారు. ఆత్మకూరు మండలం మహిమలూరులో ఓ దాత నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అలాగే మరికొందరు ముందుకువస్తూ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నారు.



కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం గ్రామ పంచాయతీలోని హిందూ శ్మశాన వాటికలో గతంలో పోయేందుకు దారి లేక, నీరు లేక, ముళ్ల పొదలతో నిండి దహన సంస్కారాలు చేయలేని దుస్థితిలో ఉండేది. అయితే ఉపాధి హామీ పథకం ద్వారా ఈ శ్మశానం రూపు పూర్తిగా మారింది. ఉపాధి హామీపథకం కింద గ్రామ ప్రజలంతా కలిసి రూ. 10లక్షల నిధులతో రహదారిని, ప్రధాన ద్వారాన్ని, చుట్టూ ప్రహారీని నిర్మించారు. ఒక షెల్టరు, నీటి వసతి కోసం బోరు వేయించారు. ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. శ్మశానాలంటే భయం కల్పించే వాతావరణం నుంచి ఆహ్లాదం కలిగించేలా అభివృద్ధి చేస్తున్నారు.

సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

– హరిత, డ్వామా పి.డి.



జిల్లాలో శ్మశాన వాటికలను ఉపాధి నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. ప్రస్తుతం 516 వాటికలను గుర్తించాం. వీటి పనులు చేస్తున్నాం. ఇంకా అవసరమైతే మరి కొన్నింటిని అభివృద్ధి చేయనున్నాం. వాటికలకు కావలసిన వాటితో పూర్తిగా తీర్చిదిద్దుతున్నాం.

అవినీతిపరులెంతటి వారైనా చర్యలు తీసుకోండి

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి


మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్ టుడే : అవినీతి పరులెంతటి వారైనా, ఏ పార్టీకి చెందిన వారున్నా పోలీసులు చర్యలు తీసుకోవాలని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో వేళ్లానుకున్న బెట్టింగ్ మాఫియా, ఇసుక, ఎర్రచందనం అక్రమ తరలింపు ముఠా, తదితర వాటిపై దృష్టి సారించి వాటిని అరికట్టేందుకు జిల్లా ఎస్పీ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. క్రికెట్ బెట్టింగ్ విషయంలో ఎన్ని ఒత్తిళ్లు వస్తున్నా వాటికి తలొగ్గకుండా ఎస్పీ ముందుకు సాగుతున్నారని తెలిపారు. జిల్లాలో అవినీతి, అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు పెచ్చుమీరిపోతున్నాయని, వీటితో వ్యవస్థ భ్రష్టు పట్టిపోతుందన్నారు. పసుపు, సీఎంఆర్ కుంభకోణాలు, ఉపాధిహామీ పథకం, తదితర ఎన్నో ప్రభుత్వ పథకాల్లో అవినీతి కారణంగా నీరుగారిపోతూ ప్రజలకు అందకుండా పోతున్నాయన్నారు. అవినీతిపరులు ఎవరైనా వారిని వదిలి పెట్టొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారని, ప్రధాని నరేంద్రమోదీ అవితీనిపై యుద్ధం చేస్తున్నారని గుర్తుచేశారు. జిల్లాలో జరిగిన పసుపు కుంభకోణంలో విచారణ నత్తనడకన సాగుతుండటం విచారకరమన్నారు. ఈ సమావేశంలో ఆపార్టీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, కాకరపర్తి జగన్మోహనరావు, కరణం భాస్కర్, బండారు సురేష్ నాయుడు, సుధాకర్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

● పార్టీలో చేరిన ఆటో కార్మికులు

నగరంలోని పలువురు ఆటోకార్మికులు భాజపా నాయకులు బండారు సురేష్ నాయుడు ఆద్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పార్టీలోనికి కండువాలుగప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన అధికారులకు పురస్కారాలు

వ్యవసాయం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకల్లో 439 మంది వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు వారు సాధించిన ప్రతిభకు మంగళవారం అవార్డులు ప్రదానం చేయనున్నారు. చేస్తున్నారు. కొందరు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు తెలుగుసంప్రదాయాన్ని ఉట్టిపడేలా వస్త్రాధారణలతో ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారు. వివిధ పాఠశాల విద్యార్థులు దేశస్వాతంత్ర్యం, దేశభక్తి, స్వాతంత్ర్యసమరయోధుల విశిష్టత తదితర అంశాలను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు సంసిద్ధమయ్యారు.

పోలీసు పతకాలకు ఎంపిక

నెల్లూరు (వీఆర్సీ సెంటరు) : జిల్లాలోని పోలీసు శాఖలో పనిచేస్తున్న పలువురిని ఇండియన్ పోలీసు మెడల్స్‌ను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. వీరు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి పతకాలు తీసుకుంటారు. వారిలో గూడూరు డీఎస్పీ బి. శ్రీనివాసులు, పీసీ వి. గోపాలయ్య, ఎస్‌బీ ఎస్సై ఎస్‌కే షఫీ అహ్మద్, ఎస్పీ (ఎన్‌సీ) వీఅండ్‌సీ పి. రమేషయ్యలు ఉన్నారు. కాగా క్రికెట్ బెట్టింగ్ విషయంలో ఇటీవల గూడూడు డీఎస్పీ వీఆర్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

పంద్రాగస్టుకు సర్వం సిద్ధం

● ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ● ఏర్పాట్లన్నీ పూర్తిచేసిన జిల్లా కలెక్టరు, ఎస్పీ


అందంగా ముస్తాబు చేసిన వేదిక ప్రాంగణం

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే: పంద్రాగస్టు వేడుకలకు జిల్లా కేంద్రంలోని పోలీసు కవాతుమైదానం సిద్ధం అయ్యింది. జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పోలీసు కవాతు కోసం ఏఆర్ పోలీసులు రెండు రోజులుగా ప్రత్యేక సాధన చేస్తున్నారు. మైదానాన్ని అందంగా తీర్చిదిద్దారు. చక్కనైన ముగ్గులు, ఇతర అలంకరణలతో అందంగా ఏర్పాటు చేశారు. మువ్వెన్నెల జెండా ఎగరవేసేందుకు, ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని ప్రభుత్వ అధికార, సిబ్బందికి అవార్డులు, రివార్డులు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే ఆహుతులు, ఆహ్వానితులు, ముఖ్యులు, విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, ఇతరులు ఆశీనులయ్యేందుకు ఏర్పాట్లు చేశారు. మైదానానికి ఓ వైపు వర్షం వచ్చినా ఇబ్బందిలేకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను అధికారులు సోమవారం పరిశీలించారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా సర్వం సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి ఎస్పీ ఆదేశించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి రానున్నారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచే వేడుకలు ప్రారంభం అవుతాయి. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఆ తరువాత ఏఆర్ పోలీసుల కవాతు ఉంటుంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, అధికారులు కలెక్టరు, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తరువాత ప్రభుత్వ శాఖల అభివృద్ధి కార్యక్రమాల శకటాల ప్రదర్శన ఉంటుంది. అనంతరం ముఖ్యులంతా స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకత, జిల్లా అభివృద్ధిపై ఉపన్యసిస్తారు. తరువాత ప్రభుత్వ శాఖలు, సేవా విభాగం, ఇతర విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందజేస్తారు.


వేడుకలకు సిద్ధమైన కవాతు మైదానం


అతిథుల కోసం ఏర్పాట్లు